DD9 వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం 04-01-2026

మణుగూరు సింగరేణి మనుగడకు

# పికెఓసి గని అత్యంత అవసరం

**విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే పాయం..**

- సింగరేణికి కేటాయించకపోతే మణుగూరుకు తీవ్ర నష్టం..
- మణుగూరు ప్రాంత అభివృద్ధి పూర్తిగా కుంటుపడే పరిస్థితి
- సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2 లో








అడవుల అందాలు సూడతరమా అనెవిధంగా అభయరణ్యం ఉంది,తాడ్వాయి అడవులు చూడముచ్చటగా ఉన్నాయి, (గెస్టౌజులు) అతిథిగృహలు, వన్యప్రానుల చిత్రాలు చూపరులను మంత్రముగ్దులను చేస్తున్నాయి బీరెల్లీరంగాపురం వెల్లెరోడ్డుకు అడవిలో నిర్మించిన ముఖద్వారం ఎంతో అద్భుతంగా ఉందంటె నమ్మచఖ్యం కాదు, ఇంకా వనకుటీరాల పరిసరాలు ఆహల్లాదం గొలుపుతున్నాయి, దూరమునుండి చూస్తేనె అంత అందంగా కళ్లుచమ్మగిల్లే విధంగా ఉన్నాయి,

## అడవి అందాలు

# చూడతరమా,,!!



## అబ్బుర పరచెఅభయారణ్యం,

- అభివద్ది పనులు అన్ని ఇన్నికావు,,,
- మైమరపించి అబ్బుర పరచె హొయలు,,
- మంత్రముగ్దులైన సీతక్క కలెక్టర్ ఎస్పి కేకన్,,,
- పనులను వివరించిన డి ఎఫ్ ఓ రాహుల్ జాదవ్,,,

### సీతక్క,,కలెక్టర్,,ఎస్పీ కేకన్ పర్యటించి పరవశించె,,,!!


తాడ్వాయి అతిథిగృహలు సమీప అభయారణ్యంలో ఈప్రముఖులు పర్యటించి పరవశించిపోయారు, మంత్రిసీతక్క, కలెక్టర్ దివాకర్ టి ఎస్ ,ఎస్పీ కేకన్ ఎంతొ సంబురపడ్డారు, గెస్టౌజులను, ప్రారంభించారు, పర్యాటకులు విహరించె వాహనాలను జెండా ఊపిప్రారంభించారు బైనాక్యులర్ ద్వారా అడవులను వీక్షించారు ఎంతడబ్బులు పెట్టుపనులు చేయించారు అనేదిముఖ్యం కాదు ఎంతబాగున్నాయి పనులు అనేది చూశారు, చేపట్టిన పనులను డి ఎఫ్ ఓ రాహుల్ జాదవ్, వివరించారు స్తానిక అధికారులు సిబ్బంది విశేషకృషిచేశారని డి ఎఫ్ ఓ మంత్రికి వివరించారు తాడ్వాయి హట్స్ ఈ ద్వారం,మేడారం వెల్లెదారిలో ఉన్న అడవుల్లో పనులు చాలాకష్టమైన పనులన్నారు ఏది ఏమైనా తాడ్వాయి అభయారణ్యం ఎంతో బాగుంది, పర్యాటకులను కనువిందు చేస్తున్నాయి,అన్నారు,

ఏటూరునాగారం క్రైం డిడి9 వార్త జనవరి0 3

## మంచు దుప్పట్లో భద్రాద్రి

- రామయ్య క్షేత్రాన్ని కమ్మేసిన పొగమంచు
- పడిపోయిన ఉష్ణోగ్రతలు.. ఇబ్బందుల్లో వాహనదారులు

2 లో



భక్తిశ్రద్ధలతో గోదావరి

## 'నదీ హారతి'

- కరకట్ట వద్ద పుణ్యస్నానాలు, ప్రత్యేక పూజలు
- పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, సర్పంచ్ కృష్ణ దొర

16 లో





## కమ్యూనిజం అమరం అనంతం

పదవులకంటే ప్రజలే ముఖ్యం

ఆర్ఎస్ఎస్, జనసంఘ్ ఏనాడైన ప్రజల కోసం పనిచేసాయా..

అసెంబ్లీకి హాజరు కానివారు రాజీనామా చేయాలి

15 లో

# మణుగూరు సింగరేణి మనుగడకు పికె ఓసి గని అత్యంత అవసరం

## విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే పాయం..

- **సింగరేణికి కేటాయించకపోతే మణుగూరుకు తీవ్ర నష్టం..**
- **మణుగూరు ప్రాంత అభివృద్ధి పూర్తిగా కుంటుపడే పరిస్థితి**
- **సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**మణుగూరు. జనవరి 3 (డి డి 9వార్త)**

మణుగూరు ప్రాంతంలోని ప్రతిష్టాత్మకమైన పీకే ఓసీ డీప్ సైడ్ ఓపెన్ కాస్ట్ మైనింగ్ (PK OC Deep Side OC Mine) గనిని తెలంగాణ జెన్‌కోకు కాకుండా సింగరేణి కాలరీస్ కంపెనీకి కేటాయించాల్సిందేనని, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేసిన విజ్ఞప్తికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక & ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు గారు సానుకూలంగా స్పందించారు. ఈ విషయమై జనవరి 3, 2026 తేదీన (Lr. No. 2096/MLA/PNPK/2026) ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రాసిన లేఖను స్వీకరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు, పినపాక నియోజకవర్గ ప్రజల భవిష్యత్తు, సింగరేణి కార్మికుల కుటుంబాల భద్రతను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

**సింగరేణి–జెన్‌కో పోటీపై ఆందోళన**


మణుగూరు పీకే ఓసీ డీప్ సైడ్ గనిని దక్కించుకోవడానికి సింగరేణి మరియు తెలంగాణ జెన్‌కో సంస్థల మధ్య పోటీ నెలకొని ఉందని, దీనిపై జనవరి 6, 2026లోపు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని ఎమ్మెల్యే తన లేఖలో వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని గనిని సింగరేణికే కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

**గని ముఖ్య లక్షణాలు**

బొగ్గు నిల్వలు: సుమారు 181 మిలియన్ టన్నులు
నాణ్యత: G8 గ్రేడ్ బొగ్గు
లాభాలు: సుమారు రూ.1500 కోట్ల ఆదాయం
విస్తీర్ణం: 607 హెక్టార్లు (అటవీ ప్రాంతం)

**ని జీవితకాలం: 20 సంవత్సరాలు**

సింగరేణికి కేటాయించకపోతే మణుగూరుకు తీవ్ర నష్టం ఈ గనిని సింగరేణికి కాకుండా జెన్‌కోకు కేటాయిస్తే మణుగూరు ప్రాంతం తీవ్రమైన ఆర్థిక, సామాజిక సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని ఎమ్మెల్యే పాయం హెచ్చరించారు. 2031 నాటికి పీకే ఓసీ-2, 2027 నాటికి ఓసీ-4 గనులు మూతపడే ప్రమాదం మణుగూరు ప్రాంత అభివృద్ధి పూర్తిగా కుంటుపడే పరిస్థితి సింగరేణి పర్మనెంట్ ఉద్యోగులకు బలవంతపు బదిలీలు సుమారు 1000 మంది కాంట్రాక్ట్ కార్మికులు, 1500 మంది ఓబీ వర్కర్లు ఉపాధి కోల్పోయే ప్రమాదం బొగ్గు రవాణాపై ఆధారపడ్డ లారీ యజమానులు, డ్రైవర్లు, క్లీనర్లు, మెకానిక్ షెడ్ల నిర్వాహకుల జీవనాధారం దెబ్బతినే పరిస్థితి భూములు, ఇళ్ల ధరలు భారీగా పడిపోవడం ద్వారా ప్రాంత ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యే ప్రమాదం భట్టి విక్రమార్క హామీ ఈ అంశంపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు "పినపాక నియోజకవర్గ ప్రజల ప్రయోజనాలు, సింగరేణి కార్మికుల కుటుంబాల భవిష్యత్తును ప్రభుత్వం గంభీరంగా పరిగణనలోకి తీసుకుంటుంది. కేంద్ర ప్రభుత్వంతో చర్చించి పీకే ఓసీ డీప్ సైడ్ గనిని సింగరేణికే కేటాయించేలా పూర్తి స్థాయిలో ప్రయత్నిస్తాం" అని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.



# యూరియ సరఫర,ఇందిరమ్మ ఇళ్ల ఎంపికల్లో వివక్ష

- **ధోరణి అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీ.**
- **సీనియర్ నాయకులు పోరిక గోవింద్ నాయక్.**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

రాజకీయాలు ఎన్నికల సమయాలలో మాత్రమే చేయాలి అని ఎన్నికల తరువాత ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అందరూ కలిసి కట్టుగా ప్రజా సేవలో పని చేయాలి అని అన్నారు. ఈ రోజు జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ గత నెలలో జరిగిన స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా తిరిగిన వాళ్ళ పేర్లను ఇందిరమ్మ ఇళ్ల జాబితా నుండి పేర్లను తొలగించడం, యూరియ సప్లై లో వివక్ష ధోరణి అవలంభించడం కరెక్ట్ కాదని కొన్ని గ్రామాలలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచులు ఉన్నచోట ఒక మాదిరిగా కాంగ్రెస్ పార్టీ సర్పంచులు లేని చోట మరో విధంగా అన్నట్టు చేస్తున్నారు అని దీనికి అధికారులు సైతం కొన్నిచోట్ల వంతపాటడం మంచి పద్ధతి కాదని అన్నారు ఇటీవల స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా తిరిగిన మద్దతుదారులకు కొద్ది మందిని ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ చెందిన నాయకులు ప్రజా ప్రతినిధులు వారిని కొన్ని రకాలుగా ఇబ్బందులు గురిచేస్తున్నారని ఇది ఎంత వరకు కరెక్ట్ అని కాంగ్రెస్ పార్టీని మంత్రి సీతక్క గారిని ప్రశ్నించారు.ప్రజా సంక్షేమం కోసం నాయకులు వ్యక్తిగత విభేదాలు పక్కన పెట్టి ప్రజల బాగు కోసం పనిచేయాలని హితవు పలికారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ పథకాలు స్వపక్షం విపక్షం అని తేడా లేకుండా సంక్షేమ పథకాలు అభివృద్ధి చేశారు అని గుర్తు చేశారు అప్పుడు ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న ఇప్పటి మంత్రి సాక్షాత్తు అసెంబ్లీ సాక్షిగా పేద ప్రజలకు అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ అని వ్యత్యాసం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని అసెంబ్లీలో మాట్లాడిన మాటలను గుర్తు చేశారు అదేవిధంగా మా ప్రభుత్వం పేద ప్రజలకు చెందే ప్రతి సంక్షేమ పథకాన్ని ఇలాంటి వ్యత్యాసం లేకుండా అందరికీ సమానంగా అందించింది అని గుర్తు చేశారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని సాక్షాత్తు ఇప్పుడున్న మంత్రి ములుగు జిల్లాలో కేవలము కాంగ్రెస్ పార్టీ నాయకులకే ఇచ్చారు అని గుర్తు చేశారు మరి ఆనాడు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అలా



చేయలేదు అని ఇప్పుడు రాష్ట్రంలో అధికార విపక్ష అని కొత్త సాంప్రదాయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తేరలేపిందని అన్నారు. ముఖ్యంగా పేద ప్రజల కోసం ఇల్లు లేని వారికోసం ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టగా ఇట్టి పథకానికి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకంగా కాకుండా, కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కమిటీ పేర్లు సూచించిన వారికి మాత్రమే ఇస్తున్నారు అని నిజమైన పేద ప్రజలకు లబ్ధిదారులకు న్యాయం జరగడంలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి సీతక్క పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో రెండు నాలుకల ధోరణి అవలంబించడం సరియైన పద్ధతి కాదని ఇకనైనా పేద ప్రజలకు అందించే సంక్షేమ పథకాలలో అభివృద్ధి కార్యక్రమాలలో అధికారుల చేత నిష్పాక్షపతంగా పారదర్శకంగా లబ్ధిదారుల ను ఎంపిక చేసి నిజమైన అర్హులైన వారికి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని అన్నారు రాష్ట్రంలో రాష్ట్ర పరిపాలనలో ముఖ్యమంత్రి ఎంత ముఖ్యమో గ్రామంలో గ్రామ పరిపాలనలో గ్రామ సర్పంచ్ కూడా అంతే ముఖ్యమని అలాంటి గ్రామ సర్పంచులను ప్రతి విషయంలో రాజకీయాల్లోకి లాగడం పనుల విషయంలో బిల్లుల విషయంలో ఇబ్బందులకు గురి చేయడం తగదని సూచించారు.

# మంచు దుప్పట్లో భద్రాద్రి

- **రామయ్య క్షేత్రాన్ని కమ్మేసిన పొగమంచు**
- **పడిపోయిన ఉష్ణోగ్రతలు.. ఇబ్బందుల్లో వాహనదారులు**

**భద్రాచలం, జనవరి 3 (డిడి9 వార్త)**

దక్షిణ అయోధ్య భద్రాచలం మంచు దుప్పట్లో ఒదిగిపోయింది. సోమవారం వేకువజాము నుంచే భారీగా కురిసిన పొగమంచుతో రామయ్య క్షేత్రం శ్వేతవర్ణాన్ని పులుముకుంది. ఈ శీతాకాలం సీజన్‌లో ఉష్ణోగ్రతలు ఈ స్థాయిలో కనిష్టానికి పడిపోవడం ఇదే తొలిసారి కావడంతో భద్రాద్రి వాసులు గజగజ వణికిపోయారు.

**అలరించిన దృశ్యాలు..**

పుణ్యక్షేత్ర దర్శనానికి వచ్చిన భక్తులు మంచులో మునిగి తేలుతున్న ఆలయ పరిసరాలను చూసి పరవశించిపోయారు. ముఖ్యంగా గోదావరి తీరం, కరకట్ట ప్రాంతాలు మంచు తెరల చాటున దాగి అద్భుత దృశ్య కావ్యాన్ని తలపించాయి. ఉదయం 8 గంటలు దాటినా మంచు వీడకపోవడంతో భద్రగిరి కొండను తెల్లని దుప్పట్లు కప్పేసినట్లుగా కనిపించింది.

**స్తంభించిన రవాణా..**

మంచు ప్రభావంతో జనజీవనం కొంత ఇబ్బందికి గురైంది. ఉదయం 9 గంటల వరకు ఎదురుగా వస్తున్న వాహనాలు కూడా కనిపించని రీతిలో పొగమంచు అలుముకోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. హెడ్ లైట్లు వేసుకున్నప్పటికీ ప్రయాణం నత్తనడకన సాగింది. చలి తీవ్రత పెరగడంతో పట్టణ వాసులు ఇళ్లకే పరిమితమయ్యారు. రానున్న రోజుల్లో చలి మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచిస్తోంది.





# సావిత్రి భాయి పూలే ఆశయాలను కొనసాగించాలి

- మహిళా ఉపాధ్యాయినులకు అందరికీ ఆదర్శం.
- మంగపేట ఉన్నత పాఠశాలలో ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు.
- మరో సావిత్రిబాయి పూలేలు సునీత అనసూయ పూర్ణ టీచర్లు
- మహిళల్లో మనులు మా ఉపాధ్యాయినులు
- వృత్తినిబద్ధతే వారి ఆభరణాలు
- విద్యార్థుల అభ్యున్నతి వారి లక్ష్యం
- ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు క్రాంతి



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయిని అయిన సావిత్రి భాయి పూలే గారిని ప్రతి మహిళా ఉపాధ్యాయిని ఆదర్శంగా తీసుకావాలని మంగపేట ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు క్రాంతి గారు అన్నారు. సావిత్రి భాయి పూలే గారి 195 వ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాలలోనీ మహిళా ఉపాధ్యాయినిలను ఘనంగా సన్మానించడం జరిగింది.

వారు మాట్లాడుతూ చదువులో ఆడపిల్లలు అందరూ ఉన్నత స్థానాలకు ఎదగాలని, ఆమె ఆశలయాలను కొనసాగించే వారసులుగా ఎదగాలని అన్నారు. సావిత్రి భాయి పూలే ఆరోజుల్లో ఉన్న కుల వివక్ష, లింగ వివక్ష లకు వ్యతిరేకంగా బాలికల పాఠశాలను నెలకొల్పి బాలికా విద్యను అందించి మహిళా అభ్యుదయానికి నాంది పలికారు. ఇలాంటి గొప్ప వారిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు చదువులో మరియు జీవితంలో కూడా అత్యున్నత స్థాయి కి ఎదగాలని ఆకాక్షించారు. ప్రతి ఒక్కరూ సావిత్రీబాయి పూలే గారి ధైర్యం,పట్టుదల వంటి వాటిని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని సమాజంలో మహిళలను చైతన్యవంతం చేయడంలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,నాగేశ్వరావు,అనంతరావు, సతీష్,చంద్రశేఖర్, అనసూయ, సునీత ,వెంకటేశ్వరెడ్డి,రాజు రమేష్,పూర్ణ మరియు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

- భక్తులకు అన్నదానం చేసిన అన్నారం సర్పంచ్ చేదురువల్లి లావణ్య రామకృష్ణ
- భక్తులకు నూతన సంవత్సర క్యాలెండర్లను పంపిణీ చేసిన దేవాలయ కమిటీ సభ్యులు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి99 వార్త(డిసెంబర్03)...**
షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు,రాఘవేంద్రాచార్య, అర్చకులు కృష్ణ,ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పౌర్ణమి పురస్కరించుకుని దేవాలయంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. అదేవిధంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లను భక్తులకు పంపిణీ చేశారు. అన్నారం గ్రామ సర్పంచ్ చేదురువల్లి లావణ్య రామకృష్ణ, మరియు కాంగ్రెస్ నాయకులు రఘు గౌడ్ ఆధ్వర్యంలో దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయ ఆవరణలో అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారిని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువా పూలమాలలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, ఎంసాని నర్సింలు, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్, శంకర్ గౌడ్, యాదగిరి, రఘునందన్ రెడ్డి, క్యాసెట్ శ్రీనివాస్, సుప్ప నర్సింలు, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య,వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్,జగన్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, హనుమంత్ రెడ్డి, రవీందర్, నరసింహులు, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం

## - మదర్ థెరిస్సా ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి

- కారుణ్య చిల్డ్రన్స్ ఆశ్రమంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు
- పిల్లలకు రూ. 10 వేల విలువైన నిత్యావసరాల పంపిణీ



**భద్రాచలం, జనవరి 03 ( డిడి9 వార్త )**
భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని భద్రాచలం పట్టణంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీరాంనగర్ కాలనీలోని కారుణ్య చిల్డ్రన్స్ ఆశ్రమంలో శనివారం విద్యార్థులకు సుమారు రూ. 10 వేల రూపాయలు విలువైన నిత్యావసర వస్తువులను ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి మాట్లాడుతూ, నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం, మహిళా విద్యాభివృద్ధి కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. విద్యనే ఆయుధంగా చేసుకుని సమానత్వం కోసం ఆమె సాగించిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. జ్ఞాన దీపాలను వెలిగిస్తూ, విలువలతో కూడిన విద్యను అందిస్తున్న మహిళా ఉపాధ్యాయులందరికీ ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఆశ్రమంలోని పిల్లలు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలను చేరదీసి, వారికి ఆశ్రయంతో పాటు విద్యాబుద్ధులు నేర్పిస్తున్న ఆశ్రమ నిర్వాహకులు సునీల్ సేవలను మురళి ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బంద సాయికుమార్, బూరం నవీన్ కుమార్, కోమటిరెడ్డి చైతన్య, జిలకర నాగరాజు, ఆశ్రమ నిర్వాహకులు సునీల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# శతాధిక వృద్ధురాలు మృతి

- మాజీ ఎంపీపీకి మాతృవియోగం
- ఆదివారం పసరలో అంత్యక్రియలు
- అంత్య క్రియలకు హాజరుకావాలని విజ్ఞప్తి




**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
గోవిందరావుపేట మండల టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సూది శ్రీనివాస్ రెడ్డి మాతృమూర్తి సూడీ లక్ష్మమ్మ (104) శనివారం పరమపదించారు. ఆమె అంత్యక్రియలు పసర గ్రామంలో ఆదివారం జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. వందేళ్లు బ్రతికిన లక్ష్మమ్మ ఆత్మ శాంతికి గాను అంత్యక్రియలకు ప్రతి ఒక్కరు హాజరు కావాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.



# వార్డు సమస్యల పరిష్కారమే ధ్యేయం భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ

- కాలనీల్లో పర్యటించిన సర్పంచ్ , వార్డ్ సబ్యులు .. ప్రజా సమస్యలపై ఆరా
- సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన సర్పంచ్



**భద్రాచలం, జనవరి 03 డిడి9 వార్త**
భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని 10వ వార్డులో గల అయ్యప్ప కాలనీ, రెవెన్యూ కాలనీల్లో సర్పంచ్ పూనెం కృష్ణ శనివారం పర్యటించారు. స్థానిక వార్డు మెంబర్ నిట్టా రాజుతో కలిసి కాలనీలోని వీధి వీధిన తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. వార్డులోని డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రహదారుల సమస్యలను ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. వీటి పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపడతామని, అవసరమైన నిధులను కేటాయించి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పాలకవర్గం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన సర్పంచ్ పూనెం కృష్ణను 10వ వార్డు ప్రజలు శాలువాతో ఘనంగా సత్కరించారు. పాల్గొన్న ముఖ్య నేతలు: ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షులు సరేళ్ళ వెంకటేష్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఒంపోలు దేవకి, వార్డు సభ్యులు బంబోతుల రాజు, తిరుమల అశోక్, కాంగ్రెస్ నాయకులు భీమవరపు వెంకటరెడ్డి, చింతాడి రామకృష్ణ, ఆకుల వెంకటరమణ, ఈశ్వర్ రోజ్ కరుణాకర్, చిటికెన ఉష, దేగల పార్వతి, సిద్ధి దేవవరం, భూక్య నరసింహ, దేగల శివ, హరినాథ్, తాతారావు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

- **మహిళల అభ్యున్నతికి విద్యే మార్గం: ప్రిన్సిపాల్ డా. జాన్ మిల్టన్**

**భద్రాచలం జనవరి 3 ( డిడి9 వార్త )**

భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో సావిత్రి జ్యోతిరావు బాపులే మహిళా సాధికారిక ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ మిల్టన్ ముఖ్య అతిథిగా హాజరై, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రి జ్యోతిరావు బాపులే సమాజంలో మహిళా విద్యకు అందించిన అపూర్వ సేవలను గుర్తు చేశారు.

మహిళలలో చదువు పట్ల అవగాహన పెంపొందించడంలో, సామాజిక అడ్డంకులను అధిగమిస్తూ విద్యను ఆయుధంగా మలచిన సావిత్రిబాయి జీవిత ప్రస్థానం నేటి యువతకు మార్గదర్శకమని ఆయన పేర్కొన్నారు. మహిళా విద్య ద్వారానే సమానత్వం, స్వావలంబన సాధ్యమవుతాయని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ రాగసుమ, చరిత్ర విభాగ అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రతినిధులు, కళాశాల టీచింగ్ మరియు నాన్‌టీచింగ్ సిబ్బంది పాల్గొని సావిత్రిబాయి ఆశయాలను కొనసాగించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. కార్యక్రమం విద్యార్థుల్లో మహిళా సాధికారతపై అవగాహనను పెంచుతూ విజయవంతంగా ముగిసింది.

# ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్ట్రీట్ వెండర్ గొడుగు పంపిణీ

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా, వెంకటాపూర్ మండల కేంద్రంలో స్ట్రీట్ వెండర్ నీడనిచ్చే లయన్స్ గొడుగు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ములుగు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రోడ్లపై కూరగాయలు, పండ్లు, ఇతర వస్తువులు అమ్ముకునే వ్యాపారులకు లయన్స్ పెద్ద గొడుగులు వారికి వర్షానికి తడవకుండా, వేసవి కాలంలో నీడకు వీధి వ్యాపారులకు ఉపయోగపడతాయని అన్నారు. లయన్స్ సభ్యుల సహకారంతో ఇక ముందు కూడా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు లయన్స్ క్లబ్ ,సెక్రటరీ లయన్ చుంచు రమేష్, ఫాస్ట్ ప్రెసిడెండ్స్ మెరుగు రమేష్, లయన్ నరేడ్ల భాస్కర్, లయన్ ఇప్పకాయల ఉదయ్ , ములుగు లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.



# మహనీయుల మార్గంలో నడుద్దాం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- **భావించిన జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే సామాజిక చైతన్యం కోసం కృషి చేశారు**
- **షాద్ నగర్ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి99 వార్త(డిసెంబర్03)...**

షాద్ నగర్ పట్టణంలోని శనివారం నాడు మండల పరిషత్ ఆవరణలో సావిత్రిబాయి పూలే జయంతిని షాద్ నగర్ జేఏసీ, దళిత,ఉద్యోగ ప్రజా సంఘాలు, బీసీ జనసేన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. మహాత్మా గాంధీని టార్గెట్ చేయడంపై బీజేపీ మీద విరుచుకుపడ్డారు. మహనీయుల అడుగుజాడల్లో నడుస్తామని ప్రజలకు బాసలు చేసి చివరకు మహనీయుల పేర్లను సమాజంలో తొలగించాలని కుట్ర చేస్తుండడం సిగ్గుచేటు అన్నారు. స్వతంత్రాన్ని తెచ్చిన మహాత్మా గాంధిని దేశానికి శత్రువుగా చూపారంటే రాజకీయాలు ఎంతగా దిగజారాయ అర్థం అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంఘసంస్కర్తలను, మహనీయులను మర్చిపోతే చరిత్ర ఎప్పటికీ క్షమించదని ఆయన అన్నారు. జయంతి వర్ధంతి ల సందర్భంగా మహనీయులకు దండేసి దండమేటి చేతులు దులుపుకుంటే అయిపోదని వారి ఆశయాలను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర పాలకులపై ఉందన్నారు. ఇక సావిత్రిబాయి పూలే గురించి మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం రాకముందే జమీందారీ వ్యవస్థ,విదేశీ పాలన ను పారద్రోలాలంటే విద్య ఎంతో అవసరమని భావించిన జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే సామాజిక చైతన్యం కోసం కృషి చేశారని ఆయన అన్నారు. మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా ఎంతమంది అవాంతరాలు సృష్టించిన దృఢ సంకల్పంతో ముందుకు సాగి సావిత్రిబాయి పూలే మహిళల్లో చైతన్యం తీసుకువచ్చారని పేర్కొన్నారు.ఆమె జయంతిని రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన ముఖ్యమంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఆమె సామాజిక చైతన్యంతోనే స్వాతంత్రం సాధ్యమైందని,ప్రజాస్వామ్య వ్యవస్థ ఆవిష్కరించిందని,నారీ శక్తి పెరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇందిరాగాంధీ లాంటి మహిళా ప్రధానులు రాజ్యాన్ని ఏలిన, మహిళలు రాష్ట్రపతులుగా, ఇతర ఉన్నత వృత్తుల్లో పనిచేసిన అది సావిత్రిబాయి తీసుకువచ్చిన చైతన్యమైన అని అన్నారు. ఈరోజు అసెంబ్లీలో సీతక్క లాంటి ఎందరో మహిళలు ప్రజా సమస్యలపై పోరాడుతున్నారంటే అది ఆమె చలవేనని పేర్కొన్నారు.కొందరు మహిళల పట్ల నేటికీ చులకన భావంతో మాట్లాడుతున్నారని ఇది అత్యంత దారుణమని అన్నారు. సావిత్రిబాయి పూలే, చాకలి ఐలమ్మ, ఝాన్సీ లక్ష్మీబాయి,మహాత్మా గాంధీ, జ్యోతిరావు పూలే వంటి వ్యక్తులు ఎప్పటికీ మనకు ఆదర్శం అన్నారు. ఆ మహనీయుల్లా నిస్వార్థ జీవితాన్ని అలవాటు చేసుకోవాలని, పదవులకు అతీతంగా ప్రజా సేవ చేయాలని పిలుపునిచ్చారు. సమాజానికి మనం ఏం చేయగలమని ప్రతి ఒక్కరు ఆలోచించాలని ఆయన సూచించారు. ఈరోజు వార్డు సభ్యుడు కోసం కూడా జనం భారీగా పోటీ పడుతున్నారని,పదవులు లేకున్నా ప్రజాసేవ చేయవచ్చని ఆయన అన్నారు.పదవులకు తైతంగా అతీతంగా పనిచేసి వ్యక్తులే ఈరోజు మహనీయులుగా,సంఘసంస్కర్తలుగా పేరు ప్రతిష్టలు పొందారని గుర్తు చేశారు. కులాలకు అతీతంగా అందరూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. వారి ఆదర్శాలు ఎప్పటికీ మన వెంటే ఉంటాయని స్పష్టం చేశారు

**పూలేకు ఘన నివాళి..**

జెఏసి, బీసీ జనసేన తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన పూలే జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా జేఏసీ నేతలు, బీసీ సంఘాల నేతలు,కాంగ్రెస్ నాయకులు పూలేకు నివాళులు అర్పించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, నేతలు రఘునాయక్,అగ్గనూరు బస్వం, చెంది తిరుపతిరెడ్డి,మాజీ జెడ్పిటిసి సభ్యుడు వెంకట్రామిరెడ్డి,మహిళా నేత వర్ష, ఉప సర్పంచ్ అశోక్, జేఏసీ నేతలు జనార్దన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్,నేతలు రాజేందర్ రెడ్డి, జాంగారి రవి,మాజీ ఎంపిటిసి తుపాకుల శేఖర్, పెంటయ్య, బచ్చలి నరేష్, దిలీప్ కుమార్, కొప్పునూరు ప్రవీణ్,జేపీ జయప్రకాష్, మాధవులు యాదవ్, బుద్ధ నరసింహులు, సింగారం సుదర్శన్,లింగారెడ్డిగూడెం అశోక్,సీతారాం,అంజి యాదవ్, జాంగారి రవి ,జంగయ్య, చిన్న శేఖర్, మంగ మధు, సోలిపూర్ అనిల్, సక్రు నాయక్, జగదీష్, నర్సప్పగూడ కృష్ణ, సర్పంచ్ కొమ్ము కృష్ణ, మల్లేష్, శ్రీశైలం, మంగ అశోక్,రమేష్, గోపాల్ నాయక్, మహబూబ్, జేఏసీ నేతలు జనార్ధన్, నక్క బాలరాజ్, వెంకట్ రెడ్డి, టిజి శ్రీనివాస్, గొర్ల రాము, హెల్త్ శ్రీనివాస్, మందరం నరసింహులు, రవీంద్రనాథ్, బీసీ జనసేన జాతీయ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర్ అప్ప,మేకల వెంకటేష్, గడ్డమీది రమేష్,కాటం భాగ్యలక్ష్మి గౌడ్, జక్కుల జలజ, టిఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపాగ జంగయ్య,రాజు,మట్ట వెంకటేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు..

# మేడారం ప్రధాన పూజారి అరాచకాలు అడ్డుకోవాలి

- **మంత్రి పేరు చెడగొడుతున్న పూజారి జగ్గారావు!**
- **మేడారంలో గిరిజనేతరుడు సదానందం ఆగడాలు!**
- **నిరుపేద ఆదివాసీ లింగరాజు భూమి కబ్జా!**
- **మంత్రి సీతక్క జోక్యం చేసుకోవాలి**
- **బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి!**
- **దళితసంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్!**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మేడారం సమ్మక్క,సారక్క జాతర ప్రధాన పూజారి సిద్దబోయిన జగ్గారావు అరాచకాలు,అక్రమాలను అడ్డుకోవాలని దళిత ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.శనివారం బాధిత కుటుంబ సభ్యులతో కలిసి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన జగ్గారావు తో పాటు ఆయన బినామీ అయినా భూకబ్జాదరు ముదురుకోల సదానందం పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాదాసి సురేష్ మాట్లాడుతూ మేడారం జాతర దగ్గర సర్వే నెంబర్ 20 లో ఆదివాసి గిరిజనుడైన మల్యాల లింగరాజుకు 30 గుంటలు భూమి వారసత్వంగా వచ్చిందని ఈ భూమిని అతడే సాగు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ భూమిపై కన్నేసిన ప్రధాన పూజారి జగ్గారావు తో పాటు గిరిజనేతరుడైన ముదురుకోల సదానందము వ్యాపారులకు సదరు భూమిని కిరాయికి ఇస్తూ,కబ్జా చేయడానికి ప్రయత్నిస్తూ, పెద్ద సంఖ్యలో గుర్తుతెలియని వ్యక్తులను వెంట తీసుకువచ్చి బాధిత కుటుంబ సభ్యులను బెదిరిస్తూ,భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర మంత్రి వర్యులు ధనుసరి సీతక్క గారు స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని లేనిపక్షంలో దళిత, గిరిజన,ఆదివాసి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కలకోటి మహేందర్, బిఆర్ఎస్ నాయకుడు మాట్ల రాజ్ కుమార్,సామాజిక కార్యకర్త పెరుక భాస్కర్,ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు మల్యాల మనోహర్,చుంచు నరేష్ దళిత బహుజన జిల్లా కార్యదర్శి తదితరులు పాల్గోన్నారు.

# ట్రాఫిక్ నియమాలను ప్రజలందరూ తప్పక పాటించాలి:సాయి చరణ్

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 3:**

ట్రాఫిక్ నియమాలను ప్రజలందరూ తప్పక పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్ అన్నారు.రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని తక్షశిల పాఠశాల, ఏకశిల పాఠశాల,వెర్సాటైల్ పాఠశాల మరియు కృష్ణవేణి పాఠశాల పిల్లలకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు... ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ఎం.సాయి చరణ్, వెంకట్ రెడ్డి & ట్రాఫిక్ ఎస్ ఐ అన్నారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల బస్సు డ్రైవర్లకు ఆల్కహాల్ బ్రీత్ అనాలిసిస్ పరీక్ష నిర్వహించారు.హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు, అనంతరం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పది కేసులు నమోదు చేశారు.




# పాలకుర్తి మండల పెరిక సంఘం కమిటీ ఏర్పాటు

- **రాష్ట్ర మహిళా నాయకురాలి చేతుల మీదుగా నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 03 (డిడి9 వార్త):**

పాలకుర్తి మండలం కుక్కలగూడూరు గ్రామంలో పురిగరి క్షత్రియ పెరిక సంఘం పాలకుర్తి మండల కమిటీని అధికారికంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పెరిక సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటైన మండల కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. అనంతరం కమిటీ సభ్యులకు ముఖ్య అతిథులు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని సన్మానించారు.

ఈ కార్యక్రమంలో కందుల సంధ్యారాణి మాట్లాడుతూ..., పెరిక సంఘం అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేయాలంటే అందరూ ఐక్యతతో, కలిసికట్టుగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కుక్కలగూడూరు గ్రామ సర్పంచ్ దేవమ్మ-బాపన్న, గోపు రామన్న, బోడకుంటి తిరుపతి, మేడం తిరుపతి, నల్లమల సాగర్, చెల్లె శీను, కందుల శీను, బోడకుంటి సత్తయ్య, బియ్యాల విటల్, పోతురాజుల శంకరయ్య, పత్తిపాక సుధాకర్, మేడం బాపు, ముద్దసాని సతీష్, బడుగు తిరుపతి, పత్తిపాక శంకరయ్య, నల్లమల మల్లేష్, చెల్లె సత్తయ్య, మేడం సాయన్న పాల్గొన్నారు.



## ఆర్జీ–1 స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో

# 60 మందికి వృత్తి శిక్షణ పూర్తి

- **ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, కంప్యూటర్ గ్రాఫిక్స్ డిజైనింగ్‌లో సర్టిఫికెట్లు ప్రదానం**




**పెద్దపల్లి బ్యూరో, జనవరి 03 (డిడి9 వార్త):**

సింగరేణి రామగుండం ఏరియా-1 ఆధ్వర్యంలో తిలక్ నగర్‌లోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా, ఎంఎస్ఎంఈ సౌజన్యంతో నిర్వహించిన వృత్తి శిక్షణ కార్యక్రమం శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో భాగంగా 45 రోజుల పాటు నిర్వహించిన ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ శిక్షణను 30 మంది, కంప్యూటర్ గ్రాఫిక్స్ డిజైనింగ్ శిక్షణను మరో 30 మంది అభ్యర్థులు పూర్తిచేశారు.

ఈ సందర్భంగా నిర్వహించిన వాలెడిక్టరీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ హాజరై, శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సింగరేణి సంస్థ నిరుద్యోగ యువతీ-యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో వివిధ వృత్తి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ శిక్షణల ద్వారా యువత స్వయం ఉపాధితో పాటు ఉద్యోగ అవకాశాలు కూడా పొందగలరని పేర్కొన్నారు. పోటీ ప్రపంచంలో శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని అభ్యర్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టు జీఎం కె. చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ఎం. రవీందర్ రెడ్డి, ఎంఎస్ఎంఈ డిప్యూటీ డైరెక్టర్ దశరథం, ఎన్‌జీఓ మస్తాన్ ఖాన్, ఏరియా ఇంజనీర్ కె. రామ్మోహన్, వి.టి.సి మేనేజర్ పి. మాధవ రెడ్డి, ఎస్‌డీసీ ఇన్‌చార్జ్ మురళీ కృష్ణ, సీనియర్ పీఓలు శ్రావణ్ కుమార్ తదితర అధికారులు, సిబ్బంది, ట్రైనర్లు

## పెరిక కుల సంఘం ముత్తారం మండల అధ్యక్షులుగా అక్కల నారాయణ

**మంథని జనవరి 03 (డిడి9 వార్త):**



పెరిక కుల సంఘం ముత్తారం మండల అధ్యక్షులుగా ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన అక్కల నారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు పెరిక కుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందుల ఆనంద్ ఆయనకు శనివారం నియామకపు ఉత్తర్వులు అందజేశారు. తనను నియమించినందుకు పెరిక కుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందుల ఆనంద్, ఉపాధ్యక్షుడు అల్లం తిరుపతి, సోషల్ మీడియా కన్వీనర్ దొమ్మటి రాజులకు అక్కల నారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కల నారాయణ మాట్లాడుతూ పెరిక కుల సంఘ అభివృద్ధికి, కుల బాంధవులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం స్పందిస్తూ పెరిక కులస్తుల సంక్షేమం కోసం జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ లతో కలిసి పని చేస్తూ ముందుకు సాగుతానన్నారు.

## బ్యాంకుల్లో భద్రతపై గోదావరిఖని సీఐ తనిఖీలు

- **సీసీ కెమెరాలు, అలారాలు తప్పనిసరి – అనుమానితులపై నిఘా పెంచాలని సూచన**



**పెద్దపల్లి బ్యూరో, జనవరి 03 (డిడి9 వార్త):**

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని-1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు మరియు ఏటీఎం కేంద్రాల్లో సీఐ ఇంద్రసేనారెడ్డి భద్రతా తనిఖీలు నిర్వహించారు. సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయా అని పరిశీలించి, హై రిజల్యూషన్ కెమెరాలు ఏర్పాటు చేయాలని బ్యాంకు అధికారులకు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, కస్టమర్లకు భద్రతపై అవగాహన కల్పించాలని సీఐ తెలిపారు.

## పాత్రికేయుడు బండ సాయి శంకర్‌ను పరామర్శించిన సీపీఐ నాయకులు

**మంథని, జనవరి 03 (డిడి9 వార్త):**

కమాన్‌పూర్ మండల సీనియర్ పాత్రికేయుడు బండ సాయి శంకర్ను సీపీఐ నాయకులు శనివారం పరామర్శించారు. కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన బండ సాయి శంకర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా, ఆయన గృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్న సీపీఐ నాయకులు, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఈ పరామర్శ కార్యక్రమంలో సీపీఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్, కమాన్‌పూర్ మండల కార్యదర్శి కందుకూరి రాజారత్నం, జిల్లా కమిటీ సభ్యులు ఎల్. ప్రకాష్, కల్లేపల్లి నవీన్, దాసరి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.






# ఆర్‌జీ–1లో అద్దె వాహనాల కాంట్రాక్టుల కోసం డ్రా నిర్వహణ

- **8 మంది బిడ్డర్లు, 16 మంది స్టాండ్‌బై బిడ్డర్ల ఎంపిక**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 03 (డిడి9 వార్త):**
ఆర్‌జి-1 ప్రాంతంలోని ఓసిపిలు, డిపార్ట్మెంట్లలో అద్దె ప్రాతిపదికన వాహనాల నిర్వహణకు సంబంధించిన ఎంక్వయిరీ నెం. R1125O0062 (తేది: 28.07.2025) ప్రకారం శనివారం ఆర్‌జి-1 జీఎం కార్యాలయ సమావేశ హాల్‌లో డ్రా నిర్వహించారు. మొత్తం 678 దరఖాస్తులు అమ్ముడవగా, 674 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి.

ఈ డ్రా ద్వారా 8 వాహనాలకు కాంట్రాక్టుల కేటాయింపునకు 8 మంది బిడ్డర్లు, 16 మంది స్టాండ్‌బై బిడ్డర్లు ఎంపికయ్యారు. ఎంపికైన మొత్తం 24 బిడ్‌లను సాంకేతిక మూల్యాంకనానికి పంపనున్నారు. అర్హత సాధించిన వారినే తుది విజయవంతమైన బిడ్డర్లుగా ప్రకటిస్తారు.

ఈ కార్యక్రమంలో డి.వై ఎస్.ఇ పర్చేస్ సురేష్ కుమార్, డీజీఎం ఫైనాన్స్ ఎస్. ధనలక్ష్మి భాయ్, ఏజీఎం ఈ అండ్ ఎం కె. రామ్మోహన్ రావు, జిఎం కు ఎస్.ఓ కె. చంద్రశేఖర్‌తో పాటు అధికారులు, కాంట్రాక్టర్లు, భూ నిర్వాసితులు, భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

# దళితుల విద్యాభివృద్ధికై, కుల వివక్ష నిర్మూలనకు తమ జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి సావిత్రి భాయి పూలే...

- **సావిత్రి భాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం..**

**మణుగూరు. జనవరి 3 (డి డి 9వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని కూనవరం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గల యుపిఎస్ పాఠశాల ప్రాంగణంలో శనివారం నాడు భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, మరియు సంఘసంస్కర్త సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనవరం గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి ఏనిక శ్వేత మాట్లాడుతూ.. విద్య ద్వారానే విముక్తి సాధ్యమని,కుల వ్యవస్థను పితృస్వామ్యాన్ని వ్యతిరేకించాలని,అణచివేతకు గురైన వారి హక్కుల కోసం పోరాడాలని ఆమె బలంగా విశ్వసించారు అని ఆమె పేర్కొన్నారు. "చదువు లేకపోతే మనం బానిసలుగానే ఉండిపోతాం. విద్య ద్వారానే స్త్రీలు,దళితులు తమ హక్కులను తెలుసుకుని సమాజంలో గౌరవంగా జీవించగలరు"అని బలంగా నమ్మేవారు అని శ్రీమతి ఏనిక శ్వేత తెలిపారు. అనంతరం నూతనంగా కూనవరం గ్రామపంచాయతీ సర్పంచ్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీమతి ఏనిక. శ్వేత ను లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు వారి ఆధ్వర్యంలో యుపిఎస్ పాఠశాల కూనవరం అధ్యాపకులు ఘనంగా సత్కరించారు.



# సమిష్టిగా రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేద్దాం..

- **ప్రైవేట్ పాఠశాలల నిర్వహకులతోప్రత్యేక సమావేశం నిర్వహించిన**
- **సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ సురేష్**




**పినపాక, జనవరి 3 (డి డి 9వార్త)**
పినపాక జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2026 సందర్భంగా శనివారం ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్‌లో ప్రైవేటు పాఠశాల యజమాన్యాలు, డ్రైవర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ సురేష్ పాల్గొని రోడ్డు భద్రతపై కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, జనవరి 1 నుంచి 31 వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరంతర తనిఖీలు చేపడతామని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ప్రైవేటు పాఠశాలల బస్సులు, వాహనాల ఫిట్‌నెస్ ఎప్పటికప్పుడు సరిగా ఉండేలా చూసుకోవాలని యజమాన్యాలకు సూచించారు. పదినిమిషాలు ఆలస్యమైనా సరే వేగం పెంచకుండా, జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని డ్రైవర్లకు సూచించారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం అత్యంత ప్రమాదకరమని, ప్రతి ఒక్కరూ వాహనం నడుపుతున్నప్పుడు సెల్‌ఫోన్ ఆఫ్‌లో ఉంచాలని ఎస్ఐ సురేష్ అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై బాధ్యతగా వ్యవహరించాలని పోలీస్ అధికారులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది, ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు, డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు...

# ఖనిలో ఘనంగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు

- **ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో కార్యక్రమం**




**పెద్దపల్లి బ్యూరో, జనవరి 03 (డిడి9 వార్త):**
అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు గుండ్ల లక్ష్మీ ప్రసన్న అధ్యక్షత వహించగా, ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం ముఖ్య అతిథిగా హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే (1831 జనవరి 3 - 1897 మార్చి 10) భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అని తెలిపారు. జ్యోతీరావ్ పూలేతో కలిసి 1848 జనవరి 1న పూణేలో బాలికల కోసం తొలి పాఠశాలను ప్రారంభించి, కులవ్యవస్థ, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రులు, అస్పృశ్యులు, మహిళల హక్కుల కోసం పోరాడిన తొలితరపు ఉద్యమకారిణిగా ఆమె నిలిచారని కొనియాడారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి, సమాజ మార్పుకోసం ప్రాణాల్ని సైతం పణంగా పెట్టిన మహనీయురాలని పేర్కొన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు గొడిసెల ప్రణీత్, అభిషేక్, చైత్ర, ప్రహర్షిని తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించిన దళిత సంఘాల నాయకులు

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 03 (డిడి9 వార్త):**
గోదావరిఖని చౌరస్తా ప్రాంతంలో సావిత్రిబాయి పూలే జయంతిని దళిత సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలే ఆలోచనలను ముందుకు తీసుకెళ్తూ, వ్యక్తిగత జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన మహనీయురాలని కొనియాడారు. పిల్లలు ఉండకూడదని నిర్ణయించుకుని నిరుపేద పిల్లలకు విద్యను అందిస్తూ, మహిళలు అన్ని రంగాల్లో రాణించగలరని నిరూపించిన గొప్ప విద్యావేత్తగా ఆమె నిలిచారని తెలిపారు. అనేక మంది పేద విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఆమె త్యాగానికి వెలకట్టలేదన్నారు. జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, సావిత్రిబాయి పూలే చిత్రాలను ప్రతి ఇంట్లో ఉంచుకుని, వారి సేవలను పిల్లలకు తెలియజేయడం మన బాధ్యత అని నాయకులు పిలుపునిచ్చారు. ఇలాంటి మహనీయులు మన దేశంలో పుట్టడం మన అదృష్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిలుక ప్రసాద్, కనుకుంట్ల రమేష్, కోరే శంకర్, శశికుమార్, సర్వేషు, మారముల మల్లయ్య, మాసవత్తుల పోషం, అశోక్ సాగర్, అంబటి సతీష్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.



# తిరుమల తిరుపతి దేవస్థానానికి రూ.23 లక్షల విరాళం

**మంథని జనవరి 03 (డిడి9 వార్త):**
మంథని నియోజకవర్గం కల్వచెర్ల వాస్తవ్యులు, ప్రముఖ యువ పారిశ్రామికవేత్త, గిగా ఇన్ఫ్రాస్ట్రక్చర్ అధినేత, మంథని నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు రేండ్ల సనత్ కుమార్ తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానానికి మొత్తం రూ.23 లక్షల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్వీ ప్రాణదాత ట్రస్ట్‌కు రూ.11.50లక్షలు, బర్డ్ ట్రస్ట్‌కు రూ.11.50లక్షలు చొప్పున రెండు చెక్కులను టిటిడి చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు టిటిడి చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో స్వయంగా అందజేశారు. దేవస్థానం చేపడుతున్న సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని రేండ్ల సనత్ కుమార్ తెలిపారు. టిటిడి చైర్మన్ బీ.ఆర్.నాయుడు ఈ విరాళాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

## -కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 3:**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ హన్మ నాయక్, అన్ని మండలాల ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మరింత వేగంతో పూర్తి చేయాలని ఇప్పటికే వివిధ దశలలో ఉన్న నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారుల



ఖాతాలలో డబ్బులు జమ చేయుటకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇప్పటికే మంజూరై ఇందిరమ్మ ఇండ్లు నిర్మించూ కొని లబ్ధిదారులను గుర్తించి స్వయం సహాయక డ్వాక్రా గ్రూపుల ద్వారా ఆర్థిక సహాయం అందించుట కోసం ఎంపీడీవోలు, ఏపిఎంలు కృషిచేసి ఇండ్లు నిర్మించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు,

క్షేత్రస్థాయిలో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ డిపార్ట్మెంట్ సిబ్బంది లబ్ధిదారుల వివరాల సేకరణలో స్పష్టమైన ఫోటోల అప్లోడింగ్ చేయాలని, ఐటీడీఏ కోట,పీఎంఈవైకు సంబంధించి గ్రామీణ,పట్టణ, ప్రాంతాల్లో వివరాలు సేకరించాలని,

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం అమలు చేస్తున్నట్లు పేద అర్హులైన ప్రజలకు క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలని అందుకోసం హౌసింగ్, రెవిన్యూ ,మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు హౌసింగ్ డిఈ, ఏఈలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఈ రాజయ్య, పర్యవేక్షకులు దామోదర్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలి

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లోని ర్వహించబడగా ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని వారు జీవితంలో ఎదుర్కొన్న ఒడిదుడుకులను, వాటన్నిటిని అధిగమించి తాను చదువుకోవడంతో పాటు మొదటిసారిగా సమాజంలో మహిళ లు చదువుకోడానికి ప్రోత్సహించి పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం మరొక విశిష్ట అతిథి ములుగు గ్రంథాలయ సంస్థ చైర్మన్



బానోతు రవిచందర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని, వారి స్ఫూర్తితో మహిళలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని, మహిళా సాధికారత దిశగా ముందుకు సాగాలని అన్నారు. అనంతరం జిల్లాలోని 21 మంది మహిళా ఉపాధ్యాయులకు సన్మానాలు చేశారు. అనంతరం ఇదే వేదికపై జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు ద్వారా పదవ తరగతి విద్యార్థుల కోసం తయారు చేయబడినటువంటి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక, సంసిద్ధత కార్యక్రమం సంబంధించినటువంటి బుక్లెట్ లు అతిథులచే ఆవిష్కరించడం జరిగింది. (స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్) ద్వారా రాష్ట్ర స్థాయికి ఎంపిక కాబడిన ఆరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సర్టిఫికెట్లు ఇవ్వడంతో పాటుగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంపత్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, బిసి నాయకులు చింత నిప్పుల బిక్షపతి, డిసిఇబి కార్యదర్శి ఈ సూర్యనారాయణ, ఏసీజీఈ వినోద్ కుమార్, కార్యాలయ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ సతీష్ చంద్రమానస్, కోఆర్డినేటర్లు బుర్ర రజిత, గుల్ల పెల్లి సాంబయ్య, అన్ని ఉపాధ్యాయ సంఘాల జిల్లా బాధ్యులు సర్వర్ అహ్మద్, యాకూబ్ రెడ్డి, పద్మాకర్ రెడ్డి, జనగాం బాబురావు, కొయ్యడ సురేందర్, చిరూప సతీష్, ఉపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కొరడా...

- **మండలంలో విస్తృత తనిఖీలు నిర్వహించిన మైనింగ్ అధికారులు**
- **మైనింగ్ ఏడి దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు**

**పినపాక, జనవరి 3 (డి డి 9 వార్త)**

పినపాక ఇసుక అనుమతి లేని రవాణా చేస్తే వాహనాలు సీజ్ చేయాలని మైనింగ్ ఏడి దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం పినపాక మండలంలో తాసిల్దార్ గోపాలకృష్ణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ తో కలిసి ఇసుక అక్రమ రవాణా చేసే ప్రాంతాలను పరిశీలించారు. ఇసుక అక్రమ రవాణా చేసే ప్రాంతాలను గుర్తించి ట్రంచ్ ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఇందిరమ్మ కూపన్ ద్వారానే అధికారుల పర్యవేక్షణలో ఇసుకను పగటిపూట మాత్రమే రవాణా చేయాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణా జరిగితే ఇందిరమ్మ కూపన్ మంజూరు చేసిన అధికారి పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే ఆ ఫోటోలు తీసి తమకు పంపించాలని కోరారు. ఇసుక అక్రమ రవాణా చేసే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు సూచించారు. ఇసుక అక్రమ రవాణా



వెనక ఎంతటి వారు ఉన్నా సహించేది లేదన్నారు. ఇసుక అక్రమంగా ఎత్తే కూలీలపై సైతం కేసులు నమోదు చేసే అవకాశం ఉందన్నారు. కావున ఇసుక అక్రమ రవాణాకు ఎవరు సహకరించవద్దన్నారు...



# పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలి: కొలిపాక సత్తయ్య

- **గ్రామస్థాయి నుంచే చైతన్యంతో ముందుకు సాగాలని పిలుపు**

**మంథని, జనవరి 03 (డిడి9 వార్త):**

పద్మశాలియులంతా గ్రామ స్థాయి నుంచే చైతన్యవంతులై రాజకీయంగా ఎదిగి సమాజంలో గుర్తింపు పొందాలని జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కొలిపాక సత్తయ్య పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉమ్మడి కమాన్పూర్ (కమాన్పూర్, రామగిరి) మండలాల్లో పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులుగా ఎన్నికైన వారిని కమాన్పూర్ మండలం రొంపికుంట గ్రామంలోని పద్మశాలి భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని కమాన్పూర్ మండలం పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కుందారపు బాపు ఆధ్వర్యంలో నిర్వహించగా, కొలిపాక సత్తయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన ప్రతినిధులకు ప్రశంసాపత్రాలు, పద్మశాలి కులదైవం చిత్రాలను జ్ఞాపికలుగా అందజేసి శాలువాలతో సత్కరించారు. వక్తలు మాట్లాడుతూ... ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని, రాజకీయ రంగంలో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని పద్మశాలీలంతా ఐక్యంగా తమ హక్కుల సాధనకు, రాజకీయంగా బలోపేతానికి ముందుకు రావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి పద్మశాలి సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి నుంచి పీర్ పహాని దర్గా ఉరుసు ఉత్సవాలు

- **ముస్తాబైన బేగంపేట గుట్టపై సయ్యదినా పీర్ పహాడీ బాబా దర్గా**

**మంథని, జనవరి 03 (డిడి9 వార్త):**

రామగిరి మండలంలోని బేగంపేట గుట్టపై ఉన్న సయ్యదినా పీర్ పహాడీ బాబా దర్గాలో ఉరుసు ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను నిర్వాహకులు పూర్తి చేశారు. ఆదివారం రాత్రి బేగంపేట, వరంగల్, సిర్పూర్ కాగజ్నగర్, కమాన్పూర్, పెద్దపల్లి, గోదావరిఖని తదితర ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన గంధాన్ని స్వామివారికి సమర్పించనున్నారు. ఈ ఉరుసుకు ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్తో పాటు మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు. భక్తుల సౌకర్యార్థం విద్యుత్ దీపాలు, తాగునీటి ఏర్పాట్లు చేశారు. బేగంపేట గ్రామం నుంచి సందల్ (గంధం)ను అశ్వంపై తీసుకువచ్చి సమర్పించే ఆనవాయితీ కొనసాగనుంది. సోమవారం జాతర కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. హిజ్రీ క్యాలెండర్ ప్రకారం రజబ్ నెల 14వ తేదీన ప్రతి సంవత్సరం ఈ ఉరుసు నిర్వహించడం సంప్రదాయం.





# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

- **మంథని బాలికల కళాశాలలో వ్యాసరచన పోటీలు, అధ్యాపకుల సన్మానం**

**మంథని, జనవరి 03 (డిడి9 వార్త):**

మంథని పట్టణంలోని బాలికల కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను మాజీ జడ్పిటిసి సభ్యురాలు మూల సరోజన పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల మహిళా లెక్చరర్లు ఝాన్సీ, శ్రీదేవి, సబితా, మౌనికలను శాలువాలతో సత్కరించారు.

విద్యార్థినిలకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో లాలిత్య, శ్రీనిధి, అభినయ విజేతలుగా నిలిచి బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో మాట్లాడిన మూల సరోజన, సావిత్రిబాయి పూలే భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలని, మహిళల విద్యాభివృద్ధికి ఆమె చేసిన సేవలు అనన్యసాధ్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీధర్ రావు, తిరుమల్, రాజేశ్వర్ రెడ్డి, గణేష్, స్టూడెంట్ జేఏసీ నాయకుడు దిగంబర్, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ అధికారికి వినతిపత్రం అందజేసిన సర్పంచ్ మడకం.క్రిష్ణ..

- **సమ్మక్క సారలమ్మల జాతర కు సహకరించవలసినదిగా విజ్ఞప్తి..**

**మణుగూరు. జనవరి 3 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని తోగ్గుడెం గ్రామపంచాయతీ పరిధిలో నెలకొని ఉన్న శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లుల మహా జాతర ఈనెల 28 వ తేదీ నుండి ప్రారంభమై ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుగనున్న నేపథ్యంలో భక్తులు మణుగూరు ప్రాంతం నుండే కాకుండా,చుట్టుపక్కల మండలాల నుంచి కూడా అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున గుడి ఆవరణ, పరిసర ప్రాంతాలన్నీ అటవీ శాఖకు సంబంధించిన "రిజర్వ్ ఫారెస్ట్"పరిధిలో ఉన్నందున భక్తుల సౌకర్యార్థం మరియు జాతర నిర్వహణ సక్రమంగా నిర్వహించుటకుగాను తప్పనిసరి అయి అటవీ భూభాగమును వాడుకోను నిమిత్తము సంబంధిత డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ మక్షుద్.మొయినుద్దీన్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోగ్గుడెం గ్రామపంచాయతీ సర్పంచ్ మడకం.క్రిష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ ఊకె.వీరయ్య, ఆలయ పూజారి పర్సిక.రాజమ్మ, మాజీ సర్పంచ్ బొగ్గం. రజిత, ఉప సర్పంచ్ కొమరం.మహేష్, ఆలయ కమిటీ సభ్యులు కొమరం.సైదులు, పులిమాద్రి.వీరభద్రం పాల్గొన్నారు .



# ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి

**మహాదేవపూర్ జనవరి 3 ( డిడి 9 వార్త )**

చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఎడపల్లి సర్పంచ్ మోతె నీలారాణి సాంబయ్య సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ భారతదేశ మహిళా విద్యకు మార్గదర్శి సావిత్రి బాయ్ పూలె అని అన్నారు.భారతదేశంలో మహిళా విద్యకు బాటలు వేసిన మహనీయురాలు సావిత్రి బాయ్ పూలె 1831 జనవరి 3న మహారాష్ట్రలో జన్మించి సమాజంలో అణగారిన వర్గాల పిల్లలు, మహిళలకు విద్యను అందించాలిసిందే అనే ధృఢ సంకల్పంతో ముందుకు సాగారు. తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలేతో కలిసి దేశంలో తొలి బాలికల పాఠశాలను ప్రారంభించి, మహిళా విద్యలో విప్లవాత్మక మార్పుకు నాంది పలికారని అన్నారు. మహిళలు చదవడం పాపంగా భావించిన పరిస్థితుల్లో,తీవ్ర అవమానాలు, అడ్డంకులను ఎదుర్కొంటూ సావిత్రి బాయ్ పూలె ఉపాధ్యాయురాలిగా సేవలందించారన్నారు. బాల్యవివాహాలు, కుల వివక్ష, స్త్రీలపై అణచివేతలకు వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటం నేటికీ ఆదర్శంగా నిలుస్తోంది అని గుర్తు చేశారు. ఆమె కేవలం ఉపాధ్యాయురాలే కాక, కవయిత్రి, సామాజిక సంస్కర్తగా కూడా విశేష సేవలందించారని కొనియాడారు.సావిత్రి బాయ్ పూలె జీవితం విద్యే ఆయుధం, సమానత్వమే లక్ష్యం అనే సందేశాన్ని నేటి తరానికి అందిస్తోంది. ఆమె సేవలను స్మరించుకోవడం అంటే మహిళా హక్కులు, సామాజిక న్యాయంపై మరింత కట్టుబాటుతో ముందుకు సాగడమే అని అన్నారు. ఆ మహనీయురాలి జయంతి ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు నోటుబుక్స్, పెన్స్, పెన్సిల్స్, రబ్బర్స్,



చాకోమర్స్ వంటి విద్య సామాగ్రి పంపిణి చేశారు.ఈ సందర్భంగా చదువుపై దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమలో ఉపసర్పంచ్ గోగుల రాజమద్దులకృష్ణ ,వార్డు సభ్యులు కన్నూరి పద్మ, మోతే నాగమణి , చేకూర్తి శేఖర్ , గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమంజరి , ఉపాధ్యాయురాలు జ్యోతి ,ఐ సి డి ఎస్ సూపర్వైజర్ స్పందన , ఏ ఎన్ ఎం వెంకటమ్మ,అంగన్వాడీ సెంటర్ 1 టీచర్ లు కుమ్మరి లక్ష్మి , కుమ్మరి జ్యోతి, వి ఓ ఏ కుమ్మరి భారతి , ఆశవర్కర్ దుర్గం మల్లీశ్వరి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవే లక్ష్యంగా పర్యటన కొనసాగుతుంది..

- **పినపాక మండల పర్యటనలో మాజీ ఎమ్మెల్యే రేగా**
- **పలు కుటుంబాలకు పరామర్శ**
- **సిపిఎం, బీఆర్ఎస్ పార్టీ బలపరిచి గెలిచిన సర్పంచులకు సన్మానం**
- **కమ్యూనిస్టులతో కలిసి పోరాటాలు చేయడానికి ఎప్పుడూ ముందుంటామన్న రేగా**

**పినపాక, జనవరి 3 (డి డి 9 వార్త)**



పినపాక మండలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు విస్తృతంగా పర్యటించి బాధిత కుటుంబాలకు భరోసా కల్పించారు.

అమారారం గ్రామంలో ఇటీవల తల్లి-తండ్రి ఇద్దరినీ కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మహమ్మద్ యాకుబ్, మహమ్మద్ గౌస్‌లను వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ, పార్టీ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పినపాక మండలం కొత్తూరు కాలనికి చెందిన సోయం రేణుక ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, ఆమెను వారి నివాసానికి వెళ్లి రేగా కాంతారావు పరామర్శించారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితిపై భద్రాచలం సూపరెండెంట్‌తో స్వయంగా మాట్లాడి అవసరమైన వైద్య సహకారం అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10,000/ ఆర్థిక సహాయం అందజేశారు.

ఇక కొత్తూరు కాలనీలో నెలకొన్న తీవ్రమైన తాగునీటి సమస్యపై గ్రామస్థుల వినతిని స్వీకరించిన ఆయన, స్థానిక డీఈ అధికారిని కలిసి సమస్య తీవ్రతను వివరించారు. తక్షణ చర్యలు తీసుకుని శాశ్వత పరిష్కారం చేయాలని అధికారులను కోరుతూ, ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న, స్థానిక బీఆర్ఎస్ నాయకుల తో సింగిరెడ్డిపల్లి గ్రామంలో పర్యటించిన రేగా కాంతారావు, అక్కడ సిపిఎం పార్టీ, టిఆర్ఎస్ పార్టీ బలపరిచి గెలిచిన సర్పంచ్ ముక్తేష్, ఉపసర్పంచ్ కిషోర్ లను ఘనంగా సన్మానించి, గ్రామంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ప్రజాసేవే లక్ష్యంగా తన పర్యటన కొనసాగుతుందని ఆయన తెలిపారు. సింగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ నుండి 50 కుటుంబాలు రేగా సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ప్రతి కార్యకర్తలు కంటికి రెప్పలా కాపాడుకుంటానని రేగా హామీ ఇచ్చారు. తమకు సహకరించిన సిపిఎం పార్టీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయంలో సిపిఎం పార్టీ చేసిన కృషిని కొనియాడారు. కమ్యూనిస్టుల పోరాట ప్రతిభని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న, సిపిఎం మండల కార్యదర్శి దుబ్బా గోవర్ధన్, పినపాక మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాయం శేఖర్, అమరారంసర్పంచ్ శోభారాణి, సింగిరెడ్డిపల్లి సర్పంచ్ ముక్తేష్, ఉప సర్పంచ్ కిషోర్, మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, సీనియర్ నాయకులు దాట్ల వాసు బాబు, కొండేరు రాము, మాజీ సర్పంచ్ మొగిలిపల్లి నరసింహారావు, చిన్నారి, సిపిఎం నాయకులు మడివి రమేష్ తదితరులు పాల్గొన్నారు...

# కొండగట్టు అభివృద్ధికి నిధుల మంజూరుపై హర్షం వ్యక్తం చేసిన భక్తులు

- **పవన్ కళ్యాణ్ చిత్రపటానికి కమాన్ పూర్‌లో ఘన పాలాభిషేకం**

**మంథని, జనవరి 03 (డిడి9 వార్త):**

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి కమాన్ పూర్ మండల కేంద్రంలో శనివారం పాలభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల హనుమాన్ సేవా సమితి ఏర్పాటు చేసింది. భక్తులు డిప్యూటీ సీఎం ప్రత్యేక చొరవతో టీటీడీ నుంచి రూ.35.19 కోట్ల నిధులు సత్రం, అదనపు గదులు, దీక్షా విరమణ మండపాల నిర్మాణానికి మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ సేవా సమితి గౌరవ అధ్యక్షులు చిర్రసత్యం, అధ్యక్షులు సుద్దాల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు దేవునూరి చంద్రమౌళి, సంఘం శ్రీనివాస్, శివసేన సమితి గౌరవ అధ్యక్షులు పిన్నిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పిల్లి శేఖర్, బీసీ




సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, ఆటో యూనియన్ అధ్యక్షులు మట్ట నరసయ్య, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తాటి పెల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.భక్తులు మాట్లాడుతూ... ఈ పాలాభిషేకం దేవస్థాన అభివృద్ధికి కొత్త ప్రేరణని ఇస్తుందని, భక్తులకు సౌకర్యాలు మెరుగుపడతాయని తెలిపారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి భాధ్యత

- **జిల్లా రవాణాశాఖ అధికారి మహమ్మద్ సంధాని.**

**భూపాలపల్లి జనవరి 3 ( డిడి 9 వార్త )**

రోడ్డు భద్రత అనేది దేశ పౌరులందరు తమ భాధ్యతగా భావించాలని జిల్లా రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని అన్నారు.

భారత దేశం అభివృద్ధి చెందుతున్న దేశాలలో నాల్గవ స్థానంలో ఉన్నప్పటికీ, రోడ్డు ప్రమాదాల పరంగా దురదృష్టవశాత్తు మొదటి స్థానంలో నిలుస్తోందని ఆయన తెలిపారు.

శనివారం 5 ఇంక్లైన్ లో రహదారి భద్రతా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పెరిగినప్పటికీ, వాహనాల సంఖ్య గణనీయంగా పెరగడం వల్ల ప్రమాదాలు కూడా అధికమవు తున్నాయని పేర్కొన్నారు. 2024 సంవత్సరంలో దేశవ్యాప్తంగా సుమారు 4,80,000 రోడ్డు ప్రమాదాలు



జరగగా, అందులో 1,70,000 మంది మృతి చెందారని, మిగిలిన వారు తీవ్రంగా గాయపడి క్షతగాత్రులుగా మారి కుటుంబాలకు, సమాజానికి భారంగా మారుతున్నారని తెలిపారు. జరిగిన మొత్తం రోడ్డు ప్రమాదాలలో సుమారు 80 శాతం మంది యువతే ఉన్నారని, వీరిలో 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు కలిగి కుటుంబాలను పోషించే వారు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో యువత మరణించడం వల్ల దేశానికి ఏటా సుమారు 3.14 శాతం జిడిపి నష్టం వాటిల్లుతోందని వివరించారు.

రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గత 37 సంవత్సరాలుగా "రోడ్ సేఫ్టీ వీక్" నిర్వహించినప్పటికీ ప్రమాదాలు తగ్గకపోవడంతో, భారత ప్రభుత్వం దీనిని జాతీయ రోడ్ భద్రత మాసోత్సవంగా మార్పు చేసి, ప్రతి సంవత్సరం జనవరి నెల మొత్తం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఈ మాసోత్సవం ద్వారా రోడ్డు ప్రమాదాలను వరకు తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం రహ వీర్ ను అమలు చేస్తోందని అన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన అనంతరంగాయపడిన క్షతగాత్రులను త్వరితగతిన ఆసుపత్రికి చేర్చి ప్రాణాలను కాపాడిన వారికి ప్రభుత్వం 25,000 రూపాయల నగదు ప్రోత్సాహకం అందించడంతో పాటు, ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడప కుండా జాగ్రత్తలు తీసు కోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ఏఎంవిఐ సుందర్ లాల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అధికారులు బాధ్యతాయు తంగా పనిచేయాలి

**భూపాలపల్లి జనవరి 3( డిడి 9 వార్త )**

ప్రజల విశ్వాసాన్ని పొందేలా అధికారులు భాధ్యతాయు తంగా పనిచేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జిల్లాలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు అన్ని స్థాయిలలో పూర్తిగా పరిష్కారం అయినప్పుడే ప్రయోజనం చేకూరుతుందని ఆయన తెలిపారు.శనివారం ఐడీఓసీ కార్యాలయంలో భూ భారతి, 22ఏ, సాదా బైనామా, అసైన్డ్ భూముల దరఖాస్తులపై అన్ని మండలాల తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల స్థితి గతులను సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



భూ సంబంధిత దరఖాస్తులను నిబంధనల ప్రకారం వేగ వంతంగా పరిష్కరించాలని తహశీల్దార్లను ఆదేశించారు. దరఖాస్తుదారులుకార్యాలయాల చుట్టూ తిరగకుండా సమయపాలనతో స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. పెండింగ్‌కు కారణాలను గుర్తించి వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే, క్షేత్ర స్థాయిలో పరిశీలన అవసరమైన చోట ఆలస్యం లేకుండా నివేదికలు సమర్పించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా పారదర్శకంగావ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా అధికారులుబాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన సూచించారు. పోర్టల్ లో అప్. లోడ్ చేస్తున్నారు కానీ ఫిజికల్ గా ఫైల్స్ పంపడం లేదని అందువల్ల ఆర్డిఓ, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలో ఫైల్స్ పెండింగ్ ఉంటున్నాయని తెలిపారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి..

- **ఆదివాసులను విద్యారంగంలో ముందుకు రాణించాలి ...**

**జనవరి 03 డిడి 9 వార్త వెంకటాపురం.**

ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం కేంద్రంగ న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని, గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వెంకటాపురం మండలం లోగల కొమరం భీమ్ కాలనీలో ఆదివాసులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం పాల్గొని మాట్లాడుతూ. ఆదివాసీల్ని విద్యా రంగంలో ముందుకు తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం కేంద్రంగా గొండ్వాన లా.. కాలేజి ఏర్పాటు చేస్తే ఆదివాసులు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు,ఆదివాసులు ఉన్నత విద్యల కోసం ఆర్థికంగా పెట్టలేక చదువుకోవాలంటే వెనకడుగు వేస్తున్నారని,అలా ఏజెన్సీ గ్రామాలలో ఎంతోమంది నిరుద్యోగులు మిగిలిపోతున్నారని అన్నారు.అలాగే ఆదివాసులకు వారి యొక్క హక్కులు చట్టాలను తెలుసుకోవాలంటే ఖచ్చితంగా భద్రాచలం కేంద్రంగా లా కళాశాల ఏర్పాటు చేయాలని,ఇందులో భాగంగా గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మరో కొత్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరం భీం కాలనీ ఆదివాసులు పాల్గొన్నారు...







# క్రీడలు నాయకత్వ లక్షణాలను పెంచుతాయి

**మహాదేవపూర్ జనవరి 3 ( డిడి 9 వార్త )**

క్రీడలు యువకుల్లో నాయకత్వ లక్షణాలతో పాటు ఐక్యత, సోదర భావాలను పెంచు తాయని గ్రంధాలయ సంస్థ జిల్లా చైర్మన్ కోట రాజబాబు అన్నారు. శనివారం నాడు ఆయన మహాదేవపూర్ మండల కేంద్రంలోని కాలేజీ గ్రౌండ్‌లో మహాదేవపూర్ సర్కిల్ పోలీస్ వారు నిర్వహిస్తున్న మహాదేవపూర్ ప్రీమియర్ లీగ్ (ఎం పి ఎల్ ) క్రికెట్ టోర్నమెంట్ ను కాటారం డీఎస్పీ సూర్యనారాయణ తో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత,నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వ హించడం అభినందనీయమని పేర్కొన్నారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్న నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సర్కిల్ ఎస్సైలు పవన్ కుమార్, శశాంక్, తమాషారెడ్డి, రమేష్, సర్పంచ్ హసీనా భాను,ఉప సర్పంచ్ శ్రీజ , తాజా మాజీ పాక్స్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి క్రీడాకారులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**జనవరి 02 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలోని మీ సేవ కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మీసేవ నిర్వాహకులు చిట్యాల రోజా, చక్రి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చరిత్రలో అక్షరాలు తెలియని అణగారిన తాడిత పీడత బడుగు బలహీన వర్గాలలో మహిళల్లో అక్షర జ్ఞానాన్ని అందించిన మహోన్నత యోధురాలు సావిత్రి బాయి పూలే అని అన్నారు.స్త్రీ జాతి హక్కుల కోసం సంఘసంస్కర్తగా అంటరానితన నిర్మూలన కోసం సమ సమాజ స్థాపన కోసం సేవకురాలుగా సమాజ ప్రేమికురాలుగా పోరాటి నారీగా ఉద్యమ వనితగా కుల నిర్మూలన కోసం వ్యతిరేకంగా ఈ దేశ పీడిత ప్రజల కోసం పిల్లల్ని సైతం కనకుండా సమాజం కోసం అహర్నిశలు శ్రమించి తన ప్రాణాలను అర్పించిన మహోన్నతరాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. నేటి ఆధునిక భారతదేశంలో స్త్రీలు అన్ని రంగాల్లో దూసుకుపోవడానికి ముఖ్య కారణం పూలే దంపతులు అన్నారు.ఈ కార్యక్రమంలో సోనీ, శ్రీరామ్, మద్దుకూరి నెహ్రూ గాంధీ తదితరులు పాల్గొన్నారు.





# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు..

**మణుగూరు. జనవరి 3 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా మణుగూరు మండలం లోని సమితి సింగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు అందరూ కలిసి శనివారం నాడు మణుగూరు ఎంపిడిఓ టి.శ్రీనివాసరావు ను వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని,ప్రభుత్వం ద్వారా అమలయ్యే సంక్షేమ పథకాలు అన్నీ పేద ప్రజలకు అందించి వారి మోముల్లో ఆనందం వెల్లివిరియాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమితిసింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన.మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల.సురేష్, వార్డు సభ్యులు మదాడి రాజేష్, ఎస్ కె. రహీమ్ పాషా,నీలకంఠేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కూచిపూడి. బాబు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ ఎమ్.చారి, బొజ్జ. త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల వ్యాధుల నివారణకు సర్పంచ్ చొరవ

- **ఏటూరు నాగారం సర్పంచ్ నివాసంలో మందుల పంపిణీ**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో కుక్కలకు సోకుతున్న ప్రమాదకరమైన వైరస్ మరియు గజ్జి వ్యాధుల నివారణకు, ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కాకుల మర్రి లక్ష్మణ్ బాబు సహకారంతో, సర్పంచ్ శ్రీమతి కాకులమర్రి శ్రీలత ప్రత్యేక చొరవ తీసుకున్నారు.

* మందుల సేకరణ: కుక్కలకు సోకే గజ్జి మరియు ఇతర వైరల్ వ్యాధులను అరికట్టేందుకు అవసరమైన నాణ్యమైన మందులను సర్పంచ్ ప్రత్యేకంగా తెప్పించారు.

* ఈ రోజు సర్పంచ్ నివాసం వద్ద వార్డు సభ్యులకు ఈ మందులను అందజేశారు. తమ తమ వార్డుల్లో వ్యాధి సోకిన కుక్కలకు వీటిని వెంటనే వినియోగించేలా చర్యలు చేపట్టాలని వారు వార్డు సభ్యులను కోరారు.

* ప్రజలకు విన్నపం: గ్రామ ప్రజలు తమ పరిసరాల్లో గజ్జి వ్యాధితో ఇబ్బంది పడుతున్న కుక్కలను గుర్తించి, తక్షణమే సంబంధిత వార్డు సభ్యుల దృష్టికి తీసుకువెళ్లాలని కోరడమైనది.గ్రామ ప్రజల ఆరోగ్యం మరియు మూగజీవాల సంరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని తెలిపారు.



# సైబరాబాద్ లో ఆపరేషన్ స్మైల్ –XII షురూ..

- **.జనవరి 1వ నుంచి 30 వరకు ఆపరేషన్ స్మైల్ లో పర్యవేక్షణలో పోలీసుల బృందం**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి99 వార్త(డిసెంబర్03)...**

సైబరాబాద్ పోలీసులు కమిషనర్ కార్యాలయంలో శనివారం నాడు ఆపరేషన్ స్మైల్ -XII సమీక్షా సమావేశం నిర్వహించామని విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కరణం తెలిపారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ. సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో జనవరి 1వ నుంచి 30 వరకు ఆపరేషన్ స్మైల్ -XIIలో భాగంగా తప్పిపోయిన చిన్నారులనుగుర్తించడం,భిక్షాటన,చెత్త సేకరణ, బాల కార్మికులు,బాలల అక్రమ రవాణా,వెట్టి చాకిరీలో చిక్కుకున్న పిల్లలను గుర్తించి,రక్షించి వివిధశాఖలసమన్వయంతో.పునరావాసం కల్పించడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ ఆపరేషన్ కోసం12 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతీ బృందం లోఒక సబ్ఇన్స్పెక్టర్,నలుగురు పోలీస్ కానిస్టేబుళ్లు వీరిలో ఒక మహిళా పోలీస్ కానిస్టేబుల్ ఉంటారన్నారు. తప్పిపోయిన పిల్లలు,వీధి బాలలను గుర్తించి వారి తల్లి దండ్రులతో కలిపేందుకు దర్పణ్ యాప్ ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్వేర్ అప్లికేషన్ను ఉపయోగిస్తామన్నారు.

ఈసమీక్ష సమావేశంలో విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కరణం,ఏసీపీ ఎస్.కృష్ణ ప్రసాద్, రంగారెడ్డి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ కె.నరేందర్ రెడ్డి., మేడ్చల్ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ రాజా రెడ్డి., రంగారెడ్డి జిల్లా,బాల రక్ష భవన్, సహ సమన్వయకర్త,తిరుమలాదేవి,అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్, రాష్ట్ర సమన్వయకర్త,వెంకటేశ్వర్లు, రంగారెడ్డి జిల్లా సహాయ కార్మిక కమీషనర్ సత్యనారాయణ,మేడ్చల్ జిల్లా సహాయ కార్మిక కమీషనర్ లక్ష్మీపతి. రంగారెడ్డి జిల్లా,ఆరోగ్య అధికారి,అంబిక,రంగారెడ్డి జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, సంగారెడ్డి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కె.విష్ణుమూర్తి, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్ స్పెక్టర్ పి.యాదయ్య గౌడ్.తదితరులు పాల్గొన్నారు..

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో వివాదాస్పద ఘటన

**మంగపేట జనవరి 03డీడీ9వార్త**

మంగపేట మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి, విద్యా విప్లవ కారిణి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో ఒక ఘటన చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో మంగపేట మండలంలో ఏపీఓగా విధులు నిర్వహిస్తున్న అంకుష్ సావిత్రిబాయి పూలే విగ్రహానికి షూస్ వేసుకున్న స్థితిలోనే పూలమాల వేసిన దృశ్యం అక్కడున్న వారిని ఆశ్చర్యానికి గురి చేసింది. మహనీయుల విగ్రహాలకు గౌరవ సూచకంగా పాదరక్షలు తొలగించి నివాళులు అర్పించడం సంప్రదాయంగా కొనసాగుతున్న తరుణంలో, ఈ విధంగా వ్యవహరించడం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు.

సావిత్రిబాయి పూలే దేశానికి గర్వకారణమైన సామాజిక సంస్కర్త, మహిళా విద్యకు మార్గదర్శకురాలిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని, అలాంటి మహాత్మురాలికి నివాళులు అర్పించే సమయంలో మరింత గౌరవం పాటించాల్సిన అవసరం ఉందని పలువురు స్థానికులు అభిప్రాయపడ్డారు.

ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి తగిన మార్గదర్శకాలు జారీ చేయాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# దళితుల విద్యాభివృద్ధికై, కుల వివక్ష నిర్మూలనకు తమ జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి సావిత్రి భాయి పూలే...

- **సావిత్రి భాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం..**

**మణుగూరు. జనవరి 3 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని కూనవరం మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల యుపిఎస్ పాఠశాల ప్రాంగణంలో శనివారం నాడు భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, మరియు సంఘసంస్కర్త సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనవరం గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి ఏనిక శ్వేత మాట్లాడుతూ.. విద్య




ద్వారానే విముక్తి సాధ్యమని,కులవ్యవస్థను పితృస్వామ్యాన్ని వ్యతిరేకించాలని,అణచివేతకు గురైన వారి హక్కుల కోసం పోరాడాలని ఆమె బలంగా విశ్వసించారు అని ఆమె పేర్కొన్నారు. "చదువు లేకపోతే మనం బానిసలుగానే ఉండిపోతాం. విద్య ద్వారానే స్త్రీలు,దళితులు తమ హక్కులను తెలుసుకుని సమాజంలో గౌరవంగా జీవించగలరు"అని బలంగా నమ్మేవారు అని శ్రీమతి ఏనిక శ్వేత తెలిపారు. అనంతరం నూతనంగా కూనవరం గ్రామపంచాయతీ సర్పంచ్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీమతి ఏనిక. శ్వేతను మరియు వార్డు సభ్యులు మీడిదొడ్ల. లోకేష్,చీమల.వరాలమ్మ లను లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు వారి ఆధ్వర్యంలో యుపిఎస్ పాఠశాల కూనవరం అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, వార్డు సభ్యుల తోపాటు లయన్స్ క్లబ్ సభ్యులు హరిబాబు,రమేష్, ఎమ్.నాగేశ్వరరావు మరియు గ్రామ పెద్దలు సమ్మయ్య,బాలు, ఉపేందర్, శ్రీను, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నారులు, మహిళల భద్రతకు పెద్ద పీట

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి99 వార్త(డిసెంబర్03)...**



మహిళలుచిన్నారుల భద్రత కోసం సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఈవారం 27.12.2025 నుండి 02.01.2026 వరకు పలు విస్తృత చర్యలు చేపట్టమని డీసీపీ సృజన కరణం తెలిపారు.యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో మొత్తం ఆరుగురు ట్రాన్స్‌జెండర్లను అదుపులోకి తీసుకున్నామన్నారు.ఈ దాడులలో మూడు పిటా కేసులు నమోదు కాగా,ముగ్గురు బాధితులను రక్షించడంతో పాటు 8 మంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నామన్నారు.సైబరాబాద్ షీ టీం బృందాలు ఈ వారంలో మొత్తం 147 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా, బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర ప్రవర్తనకు పాల్పడిన 45 మందిని రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిలో 52 పెటీ కేసులు నమోదు కాగా,మిగిలిన వారికి కౌన్సెలింగ్ చేశారు.అదేవిధంగా,మహిళల నుండి అందిన 26 ఫిర్యాదులను షీ టీం బృందాలు స్వీకరించాయన్నారు. భార్యాభర్తల మధ్య తలెత్తిన కుటుంబ సమస్యలను పరిష్కరించే దిశగా ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు సీడిఈడబ్ల్యూ కేంద్రాలు కీలక పాత్ర పోషించాయన్నారు.ఈ కేంద్రాల ద్వారా 22 కుటుంబాలను తిరిగి కలిపి, వారి కుటుంబాల్లో వెలుగులను నింపారు.సైబరాబాద్ పరిధిలో వివిధ ప్రాంతాలలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్,షీ టీం బృందాలు మానవ అక్రమ రవాణా,బాలల అక్రమ రవాణా,బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ,మహిళలను వేధించడం, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, మహిళలను నిరంతరం వెంబడించడం, భిక్షాటన, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, సైబర్ మోసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించామన్నారు. మొత్తం 3,101 మంది ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. అలాగే మహిళల హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098,డయల్ 100,నేరాల నివారణ కోసం 1930 వంటి సేవల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించామన్నారు...

# లక్ష్మిపురం గ్రామంలో ఎరువుల విక్రయ కేంద్రం ఏర్పాటు

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 3:**

బయ్యారం మండలం, వెంకటాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మిపురం గ్రామంలో కొత్త ఎరువుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ ఎరువుల విక్రయ కేంద్రం సోమవారం నుండి అమలులోకి వస్తుందన్నారు.బయ్యారం సొసైటీ ఆధ్వర్యంలో ఇప్పటికే ఉన్న గంధంపల్లి,ఉప్పలపాడు,కంబలపల్లి కేంద్రాలకు అదనంగా ఏర్పాటు చేసిన 4వ అదనపు ఎరువుల విక్రయ కేంద్రం అని మండల వ్యవసాయ అధికారి కే.రాజు అన్నారు. ఈ కొత్త విక్రయ కేంద్రం ద్వారా ఇసుకమేధి, మిర్యాలపెంట, వెంకటాపురం మరియు నారాయణపురం అనే నాలుగు మారుమూల ఏజెన్సీ గిరిజన గ్రామ పంచాయతీల రైతులకు ఎరువుల అవసరాలు తీరనున్నాయి.ఈ గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 6,342 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా, దాదాపు 1,746 మంది రైతులు లబ్ధి పొందనున్నారు.

ఈ కార్యక్రమంలో మిర్యాలపెంట, వెంకటాపురం,ఇసుకమేధి గ్రామ పంచాయతీల సర్పంచులు,రైతులు, పాక్స్ బయ్యారం సీఈఓ,వ్యవసాయ విస్తరణాధికారులు పాల్గొన్నారు.కొత్త ఎరువుల విక్రయ కేంద్రం ఏర్పాటు చేయడంపై




రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ, దీనివల్ల తమ సమయం, శ్రమ మరియు రవాణా ఖర్చులు ఆదా అవుతాయని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంత రైతులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

# జంపన్న ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉద్యోగాల పండుగ

- **5న ములుగులో ఉద్యోగ మేల**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా యువతీ యువకులకు ఉద్యోగావకాశాల దిశగా మరో కీలక అవకాశాన్ని కల్పించేందుకు బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో 3వ విడత మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రంలోని భూక్య జంపన్న కార్యాలయ ప్రాంగణంలో జనవరి 5వ తేదీ సోమవారం 2026న ఈ జాబ్ మేళా జరగనుంది. జిల్లాలో నిరుద్యోగ సమస్యను కొంతమేరకు తగ్గించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి సుమారు 25 ప్రముఖ కంపెనీలు హాజరుకానున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ముఖ్యంగా హనుమకొండ, ములుగు, హైదరాబాద్ ప్రాంతాలకు చెందిన ఐటీ, నాన్-ఐటీ సంస్థలు ఈ జాబ్ మేళాలో పాల్గొని అర్హత కలిగిన అభ్యర్థులను ప్రత్యక్ష ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేయనున్నాయి. ఐటీ-నాన్ ఐటీ రంగాల్లో అవకాశాలు సాఫ్ట్‌వేర్ సేవలు, డేటా ఎంట్రీ, కస్టమర్ సపోర్ట్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్, సూపర్‌వైజర్, సెక్యూరిటీ, మాన్యుఫ్యాక్చరింగ్, మార్కెటింగ్, హెల్త్‌కేర్, లాజిస్టిక్స్ వంటి విభిన్న రంగాల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. డిగ్రీ, పీజీ, ఐటీఐ, డిప్లొమా, ఇంటర్, టెన్త్ అర్హత కలిగిన అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని నిర్వాహకులు సూచించారు.

**యువతకు దిశానిర్దేశం**

గ్రామీణ ప్రాంత యువత పెద్ద నగరాలకు వెళ్లకుండానే ఉద్యోగ అవకాశాలు పొందాలన్న ఉద్దేశంతో ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు భూక్య జంపన్న తెలిపారు. ఉద్యోగాల కోసం పట్టణాలకు వలస వెళ్లే పరిస్థితిని తగ్గించడమే కాకుండా, స్థానికంగా ఉపాధి కల్పనకు ఇది దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.

**గత అనుభవంతో మరింత విస్తృతంగా**

ఇంతకుముందు నిర్వహించిన



మొదటి, రెండవ విడత జాబ్ మేళాలకు విశేష స్పందన లభించిందని, వందలాది మంది యువతీ యువకులు ఉద్యోగాలు పొందారని నిర్వాహకులు గుర్తు చేశారు. అదే ఉత్సాహంతో మూడవ విడతను మరింత విస్తృతంగా, ఎక్కువ కంపెనీలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**నిరుద్యోగ యువతకు పిలుపు**

ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన విద్యార్హత సర్టిఫికెట్లు, బయోడేటా (రెజ్యూమ్)తో జాబ్ మేళాకు హాజరుకావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతకు ఈ జాబ్ మేళా ఓ సువర్ణావకాశంగా మారనుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.యువత భవిష్యత్తు బాగుండాలన్న ఉద్దేశంతో, రాజకీయాలకు అతీతంగా సామాజిక బాధ్యతగా ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని భూక్య జంపన్న స్పష్టం చేశారు. ములుగు జిల్లా అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలంటే వారికి ఉద్యోగాలు అత్యంత అవసరమని ఆయన అన్నారు.



# జూపల్లి. రమేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మండల ఆర్ఎంపీ డాక్టర్లు సంఘం..

**అశ్వరావుపేట:( డి డి9 వార్త)**

ప్రముఖ రాజకీయవేత్త కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జూపల్లి రమేష్ జన్మదినం పురస్కరించుకొని అతని నివాసంలో జన్మదిన వేడుకలు అశ్వరావుపేట మండలం ఆర్ఎంపీల సంఘం నాయకులు వేల్పుల సత్యనారాయణ యాదవ్, ఎస్ కే బాబా, రమేష్, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ తో కేక్ కటింగ్ చేపించినారు సాలువతో సత్కరించినారు

మీరు ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ అశ్వరావుపేట ఆర్ఎంపీల డాక్టర్ల ముఖ్య నాయకులు మండల ప్రజలు అధిక సంఖ్యలో కాంగ్రెస్ అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు

# విద్యతో మహిళా సాధికారతకు బాటలు వేసిన సావిత్రిబాయి పూలేకు విద్యార్థుల ఘన నివాళి

**వాజేడు, జనవరి 3 (డిడి9 వార్త):**

మండలంలోని ధర్మవరం, అయ్యవారిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేసి, విద్య ప్రాముఖ్యతను వివరించారు.కార్యక్రమంలో యానిమేటర్ కీసరి ప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జనవరి 3న భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, అగ్రగామి సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని జరుపుకుంటామని తెలిపారు. మహిళల జీవితాల్లో విద్య వెలుగులు నింపిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. బాలికల విద్య, మహిళల హక్కులు, కుల వివక్ష నిర్మూలన కోసం ఆమె చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు.

ఎన్నో అవమానాలు, అడ్డంకులను ఎదుర్కొంటూ మహిళలకు విద్యను అందించడమే లక్ష్యంగా జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తిత్వం సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఆమె ఆశయాలు నేటి విద్యార్థులకు మార్గదర్శకమని, ప్రతి ఒక్కరూ ఆమె జీవితం నుంచి స్ఫూర్తి పొందాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అయ్యవారిపేట మహిళా సమైక్య అధ్యక్షురాలు కావిరి సుధారాణి, ధర్మవరం ఎంపీపీఎస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.







## అక్షరాయుధంతో సమాజాన్ని మార్చిన వీరవనిత సావిత్రిబాయి పూలే

**కన్నాయిగూడెం, జనవరి 03 (డిడి 9వార్త ):**
మండలంలోని గుర్రేవుల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఉపాధ్యాయులు ఘనంగా నివాళులర్పించారు. మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం అక్షరాయుధంతో పోరాడిన మహోన్నత వీరవనిత సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఆమె ఆశయాలను నేటి మహిళలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ఫిజికల్ సైన్స్ టీచర్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రశాంతి, ఉపాధ్యాయులు పాపయ్య, వేణు గోపాల్,జామునా, శ్యామ్ సుందర్, రవీందర్, సాగర్, శివ రామకృష్ణ, పీఈటీ కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిలారి సురేష్ ముందస్తు అరెస్టు

- అరెస్టులను తీవ్రంగా ఖండించిన సీపీఎం నాయకులు

**బోనకల్,జనవరి 03 (డీడీ9 వార్త):**
మండలంలోని చోప్పకట్లపాలెనికి చెందిన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిలారి సురేష్ ను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు,ఈ అరెస్టును గ్రామ సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండించారు.మధిర పట్టణంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 3వతేది ఉదయం 10గంటలకు శాంతియుత ర్యాలీ నిర్వహించాలని పార్టీ డివిజన్ కమిటీ నిర్ణయించి పోలీస్ శాఖ నుండి అనుమతి పొంది జన సమీకరణ కు సిద్ధం అయ్యిందని ప్రజాస్వామ్య దేశంలో శాంతియుతంగా ర్యాలీ నిర్వహించుకునే హక్కులను తమ పార్టీ కార్యకర్తలపై, జరుగుతున్న అక్రమ అరెస్టులు,నిర్బంధాలను తప్పుడు కేసులను ప్రశ్నించేందుకు నిర్వహిస్తున్న ఈ ర్యాలీని డివిజన్ కమిటీ నిర్ణయించిందని తెలిపారు,దీనిలో భాగంగా మండలంలో సిపిఎం పార్టీ నాయకులను కార్యకర్తలను అర్ధరాత్రి నుండి ప్రతి ఇంటికి వెళ్లి అక్రమంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ లకు తరలించడం అనైతికమని దీనిని ప్రజాస్వామ్య వాదులు ముక్త కంఠంతో ఖండించాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి బండి శ్రీనివాస్, రెండో శాఖ కార్యదర్శి బోయినపల్లి పున్నయ్య,ఆవుల నాగేశ్వరరావు,దారెల్లి శ్రీనివాసరావు,పార్టీ సీనియర్ నాయకులు చలమల హరికేశవరావు,గ్రామ కన్వీనర్ చలమల అజయ్ కుమార్ కొండేటి అప్పారావు,రచ్చ మధు,దారెల్లి కృపానందం,మాజీ సర్పంచ్ బూసి వెంకటేశ్వర్లు,అందోసు శరత్,మాగి బూసి,దొంతబోయిన నాగమణిఆవుల నాగమ్మ, షేక్ కాసం బి,చామర్తి ఉష,దారెల్లి సునీత,మార్కపుడి రజిని,ఆవుల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఎంజేపి లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**బోనకల్,జనవరి 03,(డీడీ9 వార్త):**
మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి బాపూలే బీసీ గురుకుల బాలుర పాఠశాలలో శనివారం భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి దామల పుల్లయ్య పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, సావిత్రిబాయి భారతీయ సంఘసంస్కర్తగా, రచయిత్రిగా, భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సేవలు అందించారని గుర్తు చేశారు, అలుపెరగని పోరాటం చేసి స్త్రీ విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యయుని అని నూతన వ్యవస్థ కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సమిష్టి పోరాటం చేసిన గొప్ప మహిళ మూర్తి అని ఆమె సేవలు గురించి కొనియాడారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిర్మయిని మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ఏటీపీ నరేష్ ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.



## మహిళా శక్తికి మార్గదర్శి సావిత్రిబాయిపూలే

- జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నళినిశ్రీ
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా 195వ జయంతి వేడుకలు



**బోనకల్,జనవరి03,(డీడీ9 వార్త):**
స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ లింగమలేని నళిని శ్రీ అధ్యక్షతన నిర్వహించిన సావిత్రిబాయి పూలే 195 వ జయంతిని పూలమాలలతో ఘనంగా నిర్వహించటం జరిగింది,ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నళిని శ్రీ మాట్లాడుతూ 18 వ శతాబ్దంలో చదువు బ్రాహ్మణేతరులకు అందుబాటులో లేని రోజుల్లో సావిత్రిబాయి పూలే గారు 1831న మహారాష్ట్రలోని నాయాగవ్ గ్రామంలో ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. చిన్న వయసులోనే (9సం) వివాహం జరగడంతో తన భర్త గొప్ప సంఘసంస్కర్త అయన జ్యోతిబాపూలే అడుగుజాడల్లో చదువును అభ్యసించి, ఆమె తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా అయ్యారు అని తెలియజేశారు. జంతు శాస్త్ర అధ్యాపకురాలు శ్రీమతితగరం. యశోద మాట్లాడుతూ సావిత్రిబాయి అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం విద్య అవసరమని భావించి 1848వ సంవత్సరంలో దేశంలోనే తొలి బాలికల పాఠశాల స్థాపించి, సామాజిక అసమానతలు ధిక్కరించారు, స్త్రీల హక్కుల కోసం కృషి చేసి భారతీయ మహిళ ఉపాధ్యాయురాలు అయ్యారు, బాల్యవివాహాలు, సతిసహగమనం, అనేక మూడవ ఆచారాలు రూపుమాపడం కోసం కృషి చేశారు , ఒక స్త్రీ చదువుకుంటే కుటుంబం మరియు సామాజిక అభివృద్ధి చెందుతారని ఆ మనస్పూర్తిగా తీసుకొని మీరందరూ గొప్పగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. తెలుగు అధ్యాపకురాలు దోడ్డ. పద్మావతి మాట్లాడుతూ సావిత్రి బాయ్ పూలే జీవితం యువతరానికి స్ఫూర్తిదాయకం అని తెలియజేశారు.ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతి రావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన భర్తతో కలిసి అనేక సంఘసంస్కరణ ఉద్యమాలలో పాల్గొన్నారు, సత్యశోధకు సమాజ్ అనే సంఘాన్ని స్థాపించి సామాజిక అసమానతలను రూపుమాపడం కోసం కృషి చేసిన గొప్ప దంపతులని, ఆమె జీవితాంతం సామాజిక స్పృహతోనే జీవితాన్ని త్యాగం చేసిందని తనకు పిల్లలు లేకపోతే ఒక బ్రాహ్మణ వితంతు పిల్లవాడిని (యశ్వంత్) దత్తత తీసుకొన్నారు. 1890 తన భర్త జ్యోతిరావు పూలే మరణించిన తర్వాత కూడా తన ఆశయాలను కొనసాగించారు. తన భర్తకు తానే చిట్టిని అంటించి గొప్ప మార్పుకి దోదపడ్డారు మహారాష్ట్రలో ప్లేగు వ్యాధి విజృంభించి లక్షల మంది మనిస్తున్న గాని వారికి వైద్యం చేస్తూ, తనకు ప్లేగువ్యాధి సోకి 1897 మార్చి 10వ తేదీన మరణించేంతవరకు సమాజ సేవ కోసం అంకితమైన గొప్ప సహృదయురాలు సావిత్రిబాయి పూలే అని తెలియజేశారు. ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ,తోటి మహిళ అధ్యాపకులను పబ్మి.లక్ష్మీకాంతం, దొడ్డ. పద్మావతి, తగరం. యశోద మరియు బుజ్జమ్మలను ఘనంగా శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి.తిరుపతిరావు, గ్రంథపాలకులు అనుముల. మోహన్ అధ్యాపకులు జిడ్డు జొనాతాన్ బాబు,అలానే రాజేంద్రకుమార్, ఉన్నం రామకృష్ణ, మొగలి రమేష్, సారారాజేంద్ర,గుండా ప్రియ కుమార్ రెడ్డి,ఆళ్లగడప మురళీకృష్ణ,జస్వంత్,అరుణ విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతి రాజ్ రాష్ట్ర డైరెక్టర్‌గా గుమ్మడి సోమయ్య

### – ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

- కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకుడు గడ్డం శ్రీహరి

**మంగపేట.జనవరి 03డీడీ వార్త**
కమలాపురం గ్రామానికి చెందిన గుమ్మడి సోమయ్య పంచాయతి రాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్‌గా ఎన్నిక కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా బుచ్చంపేట గ్రామానికి చెందిన గడ్డం శ్రీహరి, పార్టీ సీనియర్ నాయకులు సోమయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి సోమయ్యకు శాలువా కప్పి పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతి రాజ్ వ్యవస్థ బలోపేతానికి సోమయ్య నియామకం ఉపయోగపడుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీహరి మాట్లాడుతూ, పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తున్న సోమయ్యకు రాష్ట్ర స్థాయి బాధ్యత రావడం గర్వకారణమని, భవిష్యత్తులో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలు సావిత్రి బాయి పూలే

**బోనకల్,జనవరి 03,(డీడీ9 వార్త):**

ముష్టికుంట్ల గ్రామపంచాయతీలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు, గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి,ఆధునిక విద్యద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848




జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందని అన్నారు,మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలు సావిత్రి బాయి పూలే అని మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా విశ్వసించి నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసిందన్నారు,ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు పీడిత ప్రజలు ముఖ్యంగా విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళాఉద్యమకారిణి అని ఆమె చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు,ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సైదులు ఉపసర్పంచ్,వార్డు మెంబర్లు,గ్రామ పెద్దలు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో హత్య రాజకీయాలకు పెట్టిందే పేరు సిపిఎం పార్టీ

- **జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ**

**మధిర ఆర్సీ,జనవరి 3,(డీడీ9 వార్త):**

ఖమ్మం జిల్లాలో హత్య రాజకీయాలకు పెట్టింది పేరు సిపిఎం పార్టీ అని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ అన్నారు.శనివారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ

భట్టి విక్రమార్కను ఎంత దిగజార్చాలని చూసినా అంతకు అంత ఎదుగుతారని అన్నారు,రాష్ట్రంలోనే భట్టి విక్రమార్కకు శాంతి కారకుడు అనే పేరు ఉంది,భట్టి విక్రమార్కశాంతియుతంగా గ్రామాల



అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతున్న మహోన్నతమైన వ్యక్తి భట్టి విక్రమార్క అని అన్నారు,రాష్ట్రానికే ఉపముఖ్యమంత్రిగా ఉండి అభివృద్ధికి దిక్సూచిగా ఉన్న భట్టి విక్రమార్కపై ఈ విధంగా మాట్లాడటం సిపిఐ నాయకులకు సరైన పద్ధతి కాదని,గతంలో సిపిఎం అధికారంలో ఉన్న సమయంలో మధిర నియోజకవర్గంలో కొన్ని గ్రామాల్లో పెళ్లికి పిల్లలను ఇవ్వాలంటేనే ఆనాడు భయపడే పరిస్థితి ఉందన్నారు, కానీ నేడు మధిర నియోజకవర్గం అంతా భట్టి విక్రమార్క సారథ్యంలో అభివృద్ధితో ముందుకు పోతుందని తెలిపారు,ఆ రోజుల్లో రాత్రిపూట బస్సు దిగి గ్రామాలకు వెళ్లాలంటే ప్రజల భయపడేవారు కానీ నేటి ప్రజాపాలనలో ఆ పరిస్థితి లేదన్నారు.నియోజకవర్గానికి భట్టి వందల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి విద్యా వైద్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు.

ఇప్పటికైనా సిపిఎం పార్టీ నాయకులు ఆలోచించి అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,పట్టణ అధ్యక్షులు మిరియాల రమణగుప్త,మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు యన్నం కోటేశ్వరరావు ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు.




# అమ్మ జన్మనిస్తుంది... హెల్మెట్ పునర్జన్మనిస్తుంది

- **భద్రాచలం ఎంవీఐ సంగం వెంకట పుల్లయ్య**

**భద్రాచలం, జనవరి 3 డిడి9 వార్త**

మనకు అమ్మ జన్మనిస్తే హెల్మెట్ ధరించి వాహనం నడపడం ద్వారా మనకు పునర్జన్మ లభిస్తుందని భద్రాచలం ఎంవీఐ సంగం వెంకట పుల్లయ్య అన్నారు. భద్రాచలంలో శనివారం జాతీయ భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆయన ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ గురించి, ఫోర్‌వీలర్ వాహనచోదకులకు సీటు బెల్టు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలపై ప్రయాణించే సమయంలో ఇంట్లో ఉన్న మన కుటుంబ సభ్యులను మనం దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తగా నడపాలని, అలాగే రవాణ శాఖ సూచించే నిబంధనలను పాటించాలని కోరారు. మితిమీరిన వేగంతో నడిపే వాహనాల వలన మన ప్రాణాలు గాల్లో కలిసిపోవడంతో పాటు కుటుంబం ఇబ్బందుల్లో పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ రాజశేఖర్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ధనమ్మ మృతదేహానికి నివాళులర్పించిన సర్పంచ్ తుళ్లూరి లక్ష్మీనరసయ్య

**బోనకల్,జనవరి 03,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామానికి చెందిన

ఊటుకూరి ధనమ్మ (65)


గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందారు, ధనమ్మ చిన్న కోడలు లక్ష్మి పదో వార్డు మెంబర్గా పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందారు,ధనమ్మ మృతికి గ్రామ సర్పంచ్ తూల్లూరి లక్ష్మీనరసయ్య, వార్డు మెంబర్లు నివాళులు అర్పించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని నింపుతూ ప్రగడా సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో

పాలక మండల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు,బంధుమిత్రులు తదితరులు ఉన్నారు.

# చదువు అవసరాన్ని చాటి చెప్పిన సావిత్రిబాయి పూలే

**డిడి9 వార్త కారేపల్లి:**

చదువు అవసరాన్ని చాటి చెప్పిన మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి అని ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి అన్నారు. సావిత్రిబాయి పూలే 195 జయంతిని శనివారం కారేపల్లి మండలం మాణిక్యారంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ మహిళలకు విద్యా నేర్పి మొదటి బడి పంతులమ్మ సావిత్రిబాయి పూలే అని అన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా విద్య నేర్చుకోవడం వల్ల సమాజ రుగ్మతలు రూపుమాపటానికి ద్రోహదం చేస్తుందన్నారు. సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని మహిళల పై పెరుగుతున్న వేధింపులు హింస అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా డివిజన్ కమిటీ సభ్యురాలు మేకల స్వరూప రాణి, గ్రామ పంచాయతీ మూడవ వార్డు అజ్మీర జ్యోతి, ఐద్వా నాయకురాలు వల్లపు వీరమ్మ. రేపాకుల సుగుణమ్మ, కొండబోయిన రమ్య, అజ్మీర విజయ, చిత్తారు రమాదేవి, గోసుల పుల్లమ్మ, పోతర్ల సునీత, కుర్ర మౌనిక, దొడ్డ ప్రమీల, గుగులోత్ రుక్మ, భవాని, నాగమణి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



## బోనకల్ సబ్ డివిజన్ విద్యుత్ శాఖ ఏడిఈగా బాధ్యతలు స్వీకరించిన ఆనంద్ కుమార్

**బోనకల్,జనవరి03,(డీడీ9 వార్త):**



బోనకల్ సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గా (ఏడిఈ) గా వైవి ఆనంద్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు,తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతో బోనకల్ చింతకాని మండలాల కలిపి బోనకల్ మండల కేంద్రంలో సబ్ డివిజన్ కార్యలయంగా ఏర్పాటు చేయడం జరిగింది, బోనకల్ చింతకాని మండలకు నూతన సబ్ డివిజన్ పరిధిలోకి రానున్నాయి, నూతన ఏడిఈ గా బాధ్యతలు స్వీకరించిన వైవి ఆనంద్ కుమార్ మాట్లాడుతు విద్యుత్ వినియోగదారులకు ఏ సమస్య తన దృష్టికి తీసుకురావాలని కోరారు,అలాంటి సమస్యలపై వెంటనే పరిష్కారం తీసుకుని వినియోగదారులకు న్యాయం చేస్తామని తెలిపారు.బోనకల్ సబ్ డివిజన్ నూతన ఏడిఈగా బాధ్యతలు స్వీకరించిన వైవి ఆనంద్ కుమార్ కు పలువురు అధికారులూ క్రింది స్థాయి సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## ద్విచక్ర వాహనంపై నుంచి కిందపడి మహిళ గాయాలు

**బోనకల్,జనవరి 03,(డీడీ9 వార్త):**



మండల పరిధిలో బోనకల్ క్రాస్ రోడ్ వద్ద ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం పెనుగోలను చెందిన తోట నాగలక్ష్మి, (50) తన కుమారుడితో కలిసి ఖమ్మం వెళుతుండగా హైవే వర్క్స్ స్పీడ్ బ్రేకర్ వద్ద ప్రమాదవశాత్తు కిందపడి గాయాలయ్యాయి, 108 సిబ్బంది కోట భానుసహాన్, నంద్రు రత్నాకర్ ప్రధమచికిత్స అందించి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి మదిరకు తరలించారు.

## ఉపాధి హామీ పథకాన్ని గ్రామ ప్రజలు వినియోగించుకోవాలి

- **ఆడిట్ గ్రామ సభలో సర్పంచ్ పైడిపల్లి అనిత కిషోర్**

**బోనకల్,జనవరి 03,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని కలకోట గ్రామంలో గ్రామ సర్పంచ్ పైడిపల్లి అనిత కిషోర్ అధ్యక్షతన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఆడిట్ గ్రామసభ నిర్వహించడం జరిగింది.సర్పంచ్ అనిత మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు అర్హులైన ప్రతివారు ఉపాధి కార్డులు లేని వారు అప్లై చేసుకోగలరని ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసి లబ్ధి పొందాలని కోరారు,ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ తలుపుల రాము,ఉప సర్పంచ్ వేణు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యూరియా పంపిణీని తనిఖీ చేసిన అధికారులు

**డిడి9 వార్త కారేపల్లి:**

కారేపల్లి మండలంలో యూరియా పంపిణిని తహసీల్దార్ అనంతుల రమేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు శనివారం తనిఖీ చేశారు. మండలంలో సొసైటీ ఆధ్వర్యంలోని కొమ్ముగూడెం, మాణిక్యారం, గేటు కారేపల్లి ఎరువుల విక్రయ కేంద్రాలలో యూరియా పంపిణి నిర్వహిస్తున్నారు. ఆ కేంద్రాలలోని పంపిణిని తహసీల్దార్, ఎంపీడీవో లు తనిఖీ చేశారు. కేంద్రాలకు యూరియా కు వచ్చిన రైతులకు సౌకర్యాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ఏ పంటలకు యూరియా వాడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. యూరియాకు ఎలాంటి ఇబ్బంది లేదని, అందరికి అందుబాటులో ఉందన్నారు. సొసైటీ ఆధ్వర్యంలోని 6 సేల్ పాయింట్లతో పాటు రైతు ఆగ్రోస్, గోమోర్ సెంటర్లతో పాటు ప్రయివేటు షాపులలో అందుబాటులు ఉంచుతున్నట్లు తెలిపారు. తహసీల్దార్, ఎంపీడీవో వెంట ఏవో బీ.అశోక్ కుమార్, ఆర్ఐ జగదీశ్, ఏఈవోలు నరేష్, మహేష్, చంద్రకళ, ప్రమీల, మున్ని తదితరులు పాల్గొన్నారు.



# సావిత్రి భాయి సేవలు చిరస్మరణీయం

- **సిద్ధాపూర్ సర్పంచ్ విస్లవత్ బాసు నాయక్**
- **చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి: చింతకుంట తండాలో గణ నివాళి**

**కొత్తూరు డిడి99 వార్త(డిసెంబర్03)...**

కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని చింతకుంట తండా ప్రైమరీ స్కూల్‌లో ఈరోజు (జనవరి 3) దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్ధాపూర్ గ్రామ సర్పంచ్ విశ్లావత్ బాసు ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఆయన సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, పాఠశాల యాజమాన్యం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ విస్లవత్ బాసు నాయక్ మరియు వార్డు సభ్యులు సభవత్ వెంకట్ ను శాలువ కప్పి సన్మానించారు,ఈ సందర్భంగా సర్పంచ్ విశ్లావత్ బాసు నాయక్ మాట్లాడుతూ మహిళా విద్య కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలను స్మరించుకున్నారు, ఆధునిక భారతదేశంలో మహిళా విద్యకు పునాది వేసిన అపర మేధావి,సమాజంలో మహిళలకు విద్యను అందించడానికి ఆమె పడిన కష్టం, చేసిన త్యాగాలు ఈ తరానికి ఒక గొప్ప స్ఫూర్తి అని కొనియాడారు విద్యతోనే సమాజంలో గొప్ప మార్పు సాధ్యమవుతుందని ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని సందేశం ఇచ్చారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.






## మహిళా జీవితాలకు అక్షర చుక్కాని సావిత్రిబాయి పూలే..

- **పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్**
- **పెంజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రి పూలే జయంతి వేడుకలు**

**కొత్తూర్ జనవరి 03 (డిడి 9 వార్త ప్రతినిధి)**

అణగారిన మహిళల జీవితాలకు అక్షర చుక్కాని సావిత్రిబాయి పూలే అని పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ అన్నారు.శనివారం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా విద్యా వేత్త సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు జిహెచ్ఎం రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ హాజరై సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి, ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ..సావిత్రి బాయి పూలే మహిళా విద్య కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయురాలని పేర్కొన్నారు. ఆమె వేసిన బాటలోనే నేటి సమాజం ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. చదువే నిజమైన ఆయుధమని, విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు విద్యను తమ భవిష్యత్తు నిర్మాణానికి బలమైన సాధనంగామలుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సరోజ,ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడిలో అన్నప్రసన కార్యాక్రమం..

- **చిన్నపిల్లల ఆరోగ్య పట్ల జాగ్రత్తలు.. తీసుకోవాలి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి99 వార్త(డిసెంబర్03)...**

షాద్ నగర్ ఫరూక్ నగర్ మండల పరిధిలోని మెల్లగూడ గ్రామ పంచాయతీలోని అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రసన్న కార్యక్రమం చేపట్టారు. అంగన్వాడీ లలో నిర్వహించే నెలవారీ కార్యక్రమంలో భాగంగా శనివారం అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ మహిళలకు చిన్నారులకు అన్నప్రసన, కార్యక్రమం ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగానూతన గ్రామ సర్పంచ్ మంగరవి నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గర్భిణీ అయిన ప్రతి మహిళా అంగన్ వాడి కేంద్రంలో పేరు నమోదు చేసుకొవలని ఆమె కోరారు. అదే విధంగా అంగన్ వాడి కేంద్రంలో లభించే అన్ని సౌకర్యాలు ఉపయోగించి కొని అంగన్ వాడి టీచర్ చెప్పే ఆరోగ్య సూత్రాలు తూచా తప్పకుండా పాటించినపుడే తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు. గర్భిణీ మహిళలు అన్ని విధాలుగా జాగ్రత్తలు పాటించి ఆరోగ్యంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిపిఓ సంతోష, గ్రామ సెక్రెటరీ శేఖర్, డిప్యూటీ సర్పంచ్ ఎస్పీ రాజు నాయక్, వార్డు సభ్యులు ఎస్ శ్రీను, వి నీలా, వి రమేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి శేఖర్, అంగన్వాడీ టీచర్ ఎం లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు నాగమణి ,అంగన్వాడి టీచర్ ఇందిరా, అంగన్వాడి టీచర్ బీ మహేశ్వరి, విజయ, గర్భిణీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఆల్లపాడులో గొడవలకు కారణం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కమల్ రాజే

- విలేకర్ల సమావేశంలో ఆల్లపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు

**బోనకల్,జనవరి 03,(డీడీ9 వార్త):**
నియోజకవర్గంలో గొడవలకు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కమల రాజే కారణమని ఆల్లపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మూడుసార్లు ఓడిపోయిన బుద్ధి లేకుండా ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో క్యాడర్ను రెచ్చగొట్టి కాంగ్రెస్ కార్యకర్తల పైకి ఉసిగొల్పి ఘర్షణ సృష్టిస్తున్నాడని మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తీరుపై ఆల్లపాడు కాంగ్రెస్ గ్రామ శాఖ నాయకులు తీవ్రంగా విమర్శించారు, పంచాయతీ ఎన్నికలు జరిగిన రోజు, ప్రమాణ స్వీకారం చేసిన రోజు లింగాల కమల్ రాజు ఆల్లపాడు గ్రామంలో తిష్ట వేసి టిఆర్ఎస్ కార్యకర్తలను గొడవలు సృష్టించాలని రెచ్చగొట్టిన కారణంగానే ఆయన అండ చూసుకొని టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ నాయకుల ఇళ్లల్లో బుక్కాయి చల్లటం బీసీ సెల్ మండల అధ్యక్షుడు కందుల పాపారావు పై దాడి చేయడం వంటి చర్యలకు పాల్పడ్డారని వారు విమర్శించారు,గొడవలు చేయడమే కాకుండా దాడి



చేస్తే పోలీసులను ఆశ్రయించిన కాంగ్రెస్ కార్యకర్తలపై కూడా కేసులు పెట్టాలని ఒత్తిడి చేయడం ఏమిటని వారు ఆక్షేపించారు, వాళ్ల కార్యకర్తలతోటే కొట్టించి దాడులు చేయించి పోలీసులు కేసు పెట్టొద్దని తప్పుడు ప్రచారాలు తప్పుడు ఆరోపణలు చేయటం మానుకోవాలని అన్నారు, మూడుసార్లు మధిర నియోజకవర్గ ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించిన ఇంకా ఆయనకు బుద్ధి రాలేదని ఓటమితో నిరాశ చెంది కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేయిస్తున్నాడని సిపిఎం ను అడ్డం పెట్టుకొని రాజకాలు చేస్తున్నాడని వారు ఆరోపించారు,ఇప్పటికైనా రెచ్చగొట్టాడు రాజకీయాలు మానుకోవాలని లేకపోతే గ్రామాలలో కూడా కమల్ రాజుకు సరైన బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు,విలేకరుల సమావేశంలో గ్రామ అధ్యక్షుడు బుంగరాములు నాయకులు మల్లాది లింగయ్య చెన్నకేశ వెంకయ్య మోహన్రావు తోటకూర వెంకటేశ్వరరావు మరీదు వీరబాబు షేక్ నాగులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిజం అమరం అనంతం

- పదవులకంటే ప్రజలే ముఖ్యం
- ఆర్ఎస్ఎస్, జనసంఘ్ ఏనాడైన ప్రజల కోసం పనిచేసాయా..
- అసెంబ్లీకి హాజరు కానివారు రాజీనామా చేయాలి
- ఆ 5 గ్రామ పంచాయితీలను తెలంగాణలో కలపండి
- శత వసంత ముగింపు సభను జయప్రదం చేద్దాం..
- సీపీఐ నేత నారాయణ

**చర్ల, జనవరి 3(డిడి9 వార్త)**

ఈ వందేళ్ల సుదీర్ఘ పయాణంలో పార్టీ ఎన్నో ఒడిదుడుకులను చవిచూసిందని, రానున్న నవయుగం కూడా అజరామరమే అని, పదవులకంటే ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధానం అని సిపిఐ సీనియర్ నాయకులు, జాతీయ పార్టీ కంట్రోల్ కమీషన్ చైర్మన్

డా.కె. నారాయణ అన్నారు. సిపిఐ శత వసంత ఉత్సవాల్లో భాగంగా ప్రచార జాతాను చర్ల మండల కేంద్రం లో సిపిఐ జెండా ఊపి ఆయన ప్రారంభించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర రావు అధ్యక్షన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా స్థానిక పార్టీ కా



ర్యాలయం నుండి వేలాది మందితో డప్పు వాయిద్యాలు, కొమ్ము నృత్యాల నడుమ సభా ప్రాంగణం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో నారాయణ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం, పేదలు బడుగు బలహీన వర్గాల పక్షాన సిపిఐ నాటి నుండి నేటి వరకు అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. భారత స్వాతంత్ర్యం కంటే ముందే ఆవిర్భవించిన కమ్యూనిస్టు పార్టీ స్వతంత్ర భారతావని కోసం ఎందరో కమ్యూనిస్టు యువ కిషోరాలు ప్రాణ తర్పణం చేశారాన్నారు. నేడు దేశంలో అమలవుతున్న అనేక చట్టాలు కమ్యూనిస్టు పార్టీ పోరాట ఫలితమే అని, పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా పేర్లు మారుస్తుందని మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్, జన సంఘ్ లాంటి మతోన్మాద శక్తులు దేశ ప్రజల శ్రేయస్సు కోసం ఏమైనా చేశాయా అని ప్రశ్నించారు. దేశ ఐక్యత కోసం పాటు పడేది కమ్యూనిస్టులే అన్నారు.కమ్యూనిస్టులను నేడు అనేకమంది విమర్శిస్తున్నారని అన్నారు. గోదావరి జలాలు వృధాగా సముద్రంలో కలిసిపోతున్నాయని ఆ సమస్యను ఇరు ముఖ్యమంత్రులు పరిష్కరించాలన్నారు. పోలవరం ప్రాజెక్టు పేరుతో భద్రాచలానికి చెందిన ఐదు గ్రామపంచాయతీలను ఆంధ్రాలో విలీనం చేశారని, ఆ ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన కారణంగా సరిహద్దులు గజిబిజిగా ఉన్నాయని వాటిపై పాలకులు మౌనంగా ఉండటం విడ్డూరంగా ఉందన్నారు. అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ నాయకులు అలిగి అసెంబ్లీకి రావడం లేదని, ప్రజా ధనంతో జీతభత్యాలు తీసుకుంటూ విలాసవంతమైన జీవితాన్ని అనుభవిస్తున్న వారు చట్టసభలోకి రాకపోవటం అన్యాయమని, అలాంటివారు వారి పదవులకు రాజీనామా చేయటం మంచిదని చెప్పారు. త్వరలో జడ్పిటీసీ, ఎంపిటీసీ, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, గెలుపే లక్ష్యంగా బలంగా పనిచేయాలన్నారు. ఈనెల 18న ఖమ్మం నగరంలో సిపిఐ శతవసంత ఉత్సవాల ముగింపు సభ జరగనుందని, ఈ సభకు దేశ నలు మూలల నుండి ప్రతినిధులు తరలి వస్తున్నారని, ముగింపు సభ విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, చలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, రేసు ఎల్లయ్య, కందుల భాస్కర్, ఫయీమ్, అడ్డగర్ల తాతాజీ, నూప తిరుపతి, పోతయ్య, పాల్వంచ రామారావు, కోటి ముత్యాలరావు, చల్లా లక్ష్మీనారాయణ,నాని పల్లి భద్రం, పొడియం ఆదిలక్ష్మి, మల్లం నాగేశ్వరరావు, పాలెం సత్యనారాయణ, ఎస్.కె జాకీర్, కాకర్ల అన్నపూర్ణ, ఉప్పులూరి వెంకట నరసమ్మ, కోడిరెక్కల రాజా రావు, సర్పంచ్లు నూపా సునీత, శ్యామల తిరుపతి రావు, ఉప సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు భద్రాచలం 'శంకర్రావు' ఎంపిక

**భద్రాచలం, జనవరి 3 డిడి9 వార్త**
భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటరుకు చెందిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు డివి శంకర్రావు హర్యానాలోని ఫరీదాబాద్ లో జరిగే జాతీయస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు ఎంపికైనట్లు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు. ఖమ్మంలో జరిగిన రాష్ట్ర స్థాయి బెంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్ పోటీలలో బంగారు పతకాన్ని సాధించిన శంకర్ రావు ఈ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారుడు గతంలో కేరళలో జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ లో నాలుగు బంగారు పతకాలు సాధించడం జరిగింది . ఈ పోటీలకు ఎంపికైన క్రీడాకారుని తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షులు వి మల్లేష్, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు, భోగాల శ్రీనివాస్ రెడ్డి, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, పట్టణ



ప్రముఖులు, రాజకీయనాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు , శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు, సిటీ స్టైల్ జిమ్ సభ్యులు తదితరులు అభినందించారు.



# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు

- భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్
- తెల్లవారుజామున ఎఎంసీ కాలనీ, డబుల్‌బెడ్‌రూం ఇళ్లల్లో పోలీసుల విస్తృత సోదాలు
- ఒకేసారి 270 ఇండ్లల్లో తనిఖీలు

**భద్రాచలం, జనవరి 3 డిడి9 వార్త**
భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 4.30 గంటల నుండి 7.30 గంటల వరకు మూడు గంటల పాటు భద్రాచలంలోని ఎఎంసీ కాలనీ, డబుల్ బెడ్ రూమ్ కాలనీల్లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంలో భాగంగా ఇండ్లల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా మొత్తం సుమారుగా 270 ఇండ్లలో సోదాలు నిర్వహించి సరిగా పత్రాలు లేని 38 ద్విచక్ర వాహనాలను,06 ఆటోలను,ఒక ట్రాలీను సీజ్ చేశారు. అనంతరం కాలనీల్లో నివసించే స్థానికులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఏఎస్పీ విక్రాంత్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట,వ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మట్కా,జూదం, కోడిపందాలు, బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదన్నారు. తమ కాలనీల్లోకి కొత్తగా ఎవరైనా వ్యక్తులు అద్దెకు వస్తే ఇంటి యజమానులు వారి ఆధార్ కార్డు, చిరునామాలను సేకరించి పెట్టుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. విపత్కర సమయాల్లో ఆపదలో ఉన్నప్పుడు డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలను పొందాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నేరాల నియంత్రణ కొరకు తమ నివాస ప్రాంతాలలో సీసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.సుమారుగా 100 మందికి పైగా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సైలు తిరుపతి,స్వప్న,సతీష్,శ్యామ్,సీఆర్పిఎఫ్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.









# భక్తిశ్రద్ధలతో గోదావరి 'నదీ హారతి'

- **కరకట్ట వద్ద పుణ్యస్నానాలు, ప్రత్యేక పూజలు**
- **పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, సర్పంచ్ కృష్ణ దొర**

**భద్రాచలం, జనవరి 3 డిడి9 వార్త**

భద్రాద్రి పుణ్యక్షేత్రంలో గోదావరి తీరం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. శనివారం సాయంత్రం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నదీ హారతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, గోదావరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతిని సమర్పించారు. ఆధ్యాత్మిక వేడుకగా నదీ హారతి: స్థానిక కరకట్ట వద్ద నిర్వహించిన ఈ వేడుకలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గోదావరి నదికి శాస్త్రోక్తంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భద్రాచలం వచ్చే భక్తులకు నదీ హారతి ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ దొర, దేవస్థాన అధికారులు, వివిధ శాఖల ప్రభుత్వ ప్రతినిధులు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీపకాంతులతో వెలిగిపోయిన గోదావరి తీరం, భక్తుల జయజయధ్వానాలతో మార్మోగింది. నదీ హారతిని వీక్షించేందుకు పట్టణ ప్రజలతో పాటు సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు సైతం తరలివచ్చారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసార్చన

- **నిత్యన్నదాన పథకంకు రూ.లక్ష విరాళం అందజేత**

**భద్రాచలం, జనవరి 3 డిడి9 వార్త**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో స్వామి వారికి శనివారంను పురస్కరించుకొని ఆర్జిత సేవలో భాగంగా స్వర్ణ తులసార్చన నిర్వహించారు. ఈ సేవలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. అదేవిధంగా విజయవాడకు చెందిన సుబ్బారావు, స్నీలక్ష్మి దంపతులు దేవస్థానం నిత్యన్నదాన పథకంకు రూ.1,01,116 విరాళంగా అందజేశారు.








## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పినపాక నియజకవర్గ ఎమ్మెల్యే పాయం

- **పినపాక అభివృద్ధిపై ఎమ్మెల్యే పాయంను అభినందించిన సీఎం***

**మణుగూరు. జనవరి 3 (డి డి 9వార్త)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారిని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గ ప్రజల తరపున సీఎం గారికి శుభాకాంక్షలు అందజేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే పాయం పేర్కొన్నారు.

ఈ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి సమర్థవంతంగా పరిష్కరిస్తున్నందుకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును అభినందించారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు చేస్తున్న కృషి ప్రశంసనీయం అని సీఎం ప్రశంసలు కురిపించారు.

అదేవిధంగా, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (TPCC) అధ్యక్షుడు మరియు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారిని కూడా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, ప్రభుత్వ కార్యక్రమాల విజయవంతమైన అమలు, పినపాక నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై స్నేహపూర్వకంగా చర్చ జరిగినట్లు సమాచారం.

ఈ భేటీలతో పినపాక నియోజకవర్గానికి రాష్ట్ర స్థాయిలో మరింత ప్రాధాన్యం లభించనున్నదనే విశ్వాసాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వ్యక్తం చేశారు. సీఎం మరియు టీపీసీసీ అధ్యక్షుల ఆశీస్సులు, మార్గదర్శకత్వంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.